జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :165 | పేజీలు 8 | వెల : 5 | ఫిబ్రవరి 28 శుక్రవారం 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి

పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | బ్లాక్ & వైట్ పేజి |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# అవును రాజా..
## చెప్పుడు మాటలు విన్నా



**'మీరు చూపించిన రికార్డుల్లోని బూతు మాటలన్నీ నావే. నేను తప్పు చేశాను. అలా మాట్లాడి ఉండకూడదు. ఇప్పుడు పశ్చాత్తాపపడుతున్నా.**

అమరావతి: 'మీరు చూపించిన రికార్డుల్లోని బూతు మాటలన్నీ నావే. నేను తప్పు చేశాను. అలా మాట్లాడి ఉండకూడదు. ఇప్పుడు పశ్చాత్తాపపడుతున్నా. ఇంతకంటే నేను చేసేది, చెప్పేది ఏమీ లేదు' అని వైకాపా నేత, సినీనటుడు పోసాని కృష్ణమురళి అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఎదుట అంగీకరించారు. విచారణలో తొలుత ఏ ప్రశ్న అడిగినా.. 'తెలియదు.. గుర్తులేదు' అంటూ సమాధానాలిచ్చారు. వైకాపా హయాంలో, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పోసాని చేసిన అనుచిత వ్యాఖ్యలు, బూతులున్న వీడియోలన్నీ చూపించిన పోలీసులు ఇవి చట్టవిరుద్ధం కాదా? అంటూ ప్రశ్నించగా... ప్రతిదానికీ 'లవ్ యూ రాజా' అంటూ వింతగా జవాబులిచ్చారు. దర్యాప్తు అధికారులు లోతుగా ప్రశ్నించగా.. ఆ మాటలన్నీ తనవేనని, తాను నేరం చేశానని అంగీకరించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌ను ఎందుకు తిట్టాల్సి వచ్చింది? వారి కుటుంబసభ్యుల్ని సైతం ఎవరైనా అనుచితంగా మాట్లాడాలని ప్రోత్సహించారా అని అడగ్గా మౌనం దాల్చారు. ఒక్కోసారి 'అవును రాజా... చెప్పుడు మాటలు విన్నా' అని చెప్పారు. తన వ్యాఖ్యల వ్యవహారం ఇంతవరకు వస్తుందని తెలియక తప్పు చేశానంటూ పోలీసులతో చెప్పారు. ఏపీఎఫ్‌టీవీడీసీ ఛైర్మన్ పోస్టు కోసమే నాటి ప్రతిపక్ష నేతలపై అనుచితంగా మాట్లాడారా? మీ వ్యాఖ్యలకు ప్రతిఫలంగానే పదవి వచ్చిందా అని ప్రశ్నించగా మౌనం వహించారు. పోలీసులు విచారణను వీడియో, ఆడియో రికార్డింగ్ చేశారు. ఈ విచారణ నివేదికను కోర్టులో మెజిస్ట్రేట్కు సమర్పించారు. జనసేన నేత జోగినేని మణి ఇచ్చిన ఫిర్యాదుపై అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పీఎస్‌లో నమోదైన కేసులో బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని నివాసంలో పోసాని కృష్ణమురళిని పోలీసుల అరెస్టు చేశారు. గురువారం ఉదయం 11.30 గంటల సమయంలో ఆయన్ను ఓబులవారిపల్లె తీసుకొచ్చారు. వైద్యపరీక్షలు చేయించి, ఎలాంటి ఆరోగ్య సమస్యలూ లేవని నివేదిక వచ్చిన తర్వాత విచారణ ప్రారంభించారు. మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో ఎస్పీ వి.విద్యాసాగర్‌నాయుడు వచ్చి ప్రశ్నించారు. రాత్రి 9 గంటల వరకూ విచారణ సాగింది.

# ఆర్థిక వ్యవస్థకు ఆలంబన




అమరావతి :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తొలి పూర్తిస్థాయి బడ్జెట్‌ను శుక్రవారం సమర్పిస్తోంది. ఉదయం 10 గంటలకు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో, కొల్లు రవీంద్ర శాసనమండలిలో ఈ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. వ్యవసాయ బడ్జెట్‌ను అసెంబ్లీలో అచ్చెన్నాయుడు, మండలిలో నారాయణ ప్రవేశపెడతారు. సుమారు రూ.3.24 లక్షల కోట్ల అంచనా వ్యయంతో బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ఆస్కారం ఉంది. ఐదేళ్ల వైకాపా పాలనలోని ఆర్థిక విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని బయటకు తీసుకొచ్చి పునర్ నిర్మాణం దిశగా అడుగులు వేయించడంలో, ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టే క్రమంలో ఇదే కీలక బడ్జెట్. అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాల అమలుకు ఈ బడ్జెట్ ప్రాధాన్యం ఇవ్వబోతోంది. కూటమి ప్రభుత్వ ఎన్నికల మ్యానిఫెస్టో అమలుకు, సూపర్‌సిక్స్‌లో కీలక సంక్షేమ పథకాలకు ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇవ్వబోతున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే అమరావతి రాజధాని నిర్మాణానికి అడుగులు పడబోతున్నాయి. ఇందుకు సింహభాగం కేటాయింపులు ఉంటాయి. పోలవరం ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తిచేయాల్సి ఉన్నందున కేంద్ర సాయంతో చేపట్టే ఈ పథకానికి నిధులు దక్కనున్నాయి. ఉత్తరాంధ్ర, రాయలసీమ, మధ్యాంధ్రలోని కరవు ప్రాంతాలకు, మెట్ట ప్రాంతాలకు సాగు, తాగు నీరందించే సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు ఉంటాయి.

**సూపర్‌సిక్స్‌లో ప్రధాన అడుగులు**

ఎన్నికలకు ముందు.. సూపర్‌సిక్స్ పేరుతో సంక్షేమ పథకాల అమలుకు కూటమి హామీ ఇచ్చింది. ఇప్పటికే కొన్ని పథకాలు అమలయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 'తల్లికి వందనం' పేరుతో చదువుకుంటున్న పిల్లల తల్లులకు ఆర్థికసాయం చేయనున్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఈ సాయం అందుతుంది. మే నెలలో ఈ పథకం అమలుచేస్తామని ఇప్పటికే ప్రకటించిన ఒదున బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారు. మరోవైపు 'అన్నదాతా సుఖీభవ' కింద రైతులకు రూ.20వేల ఆర్థికసాయం అందించనున్నారు. కేంద్రం రూ.6వేలు ఇస్తే రాష్ట్రప్రభుత్వం రూ.14వేల వరకు ఇస్తోంది. దీపం పథకం కింద మూడు ఉచిత సిలిండర్లు ఇస్తున్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో మూడు సిలిండర్లు ఇవ్వనున్నారు.

# అంబరాన్నంటిన నూకతాత సంబరం

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో గురువారం నూకతాత సంబరం అంబరాన్నంటింది. ముందుగా పూజారులు నూకతాత ప్రతిమలను బోయపాడు సముద్ర తీరానికి తీసుకెళ్లి పవిత్ర స్నానం చేయించి, పూజలు చేశారు. తర్వాత అక్కడి నుంచి పెద్ద పూజారి, మహిళా పూజారులు, భక్తుల నడుమ రాజయ్యపేటలో ఆలయానికి తీసుకొచ్చే ఘట్టానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రారంభమైన జాతరతో భక్తులంతా నూతన వస్త్రాలను రోడ్డుపై పరుచుకొని పడుకోగా.. దేవతామూర్తులతో పూజారులు వారిపై నడుచుకుంటూ వెళ్లారు. పెద్దపూజారి భక్తులకు పసుపు పూసి ఆశీర్వదించారు. అనంతరం దేవుళ్ల ప్రతిమలపై భక్తులు శనగపప్పు చల్లుతూ, నూతన వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మంత్రి అనిత నూకతాత ప్రతిమకు పూజలు చేశారు. భక్తులతోపాటు ఆమె కూడా నేలపై పడుకోగా, పూజారి నుదుటిపై పసుపు రాసి ఆశీర్వదించారు.






## ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో ప్రభుత్వం

నీటిని తరలించుకుపోతున్నా పట్టించుకోని వైపనం

సొరంగం పనుల్లో కానరాని పురోగతి

ఆందోళనకు దిగిన బిఆర్ఎస్..అడ్డుకున్న పోలీసులు

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు




## రెండుమూడు నెలల్లో టన్నెల్ పనుల పునఃప్రారంభం

సహాయక చర్యల పూర్తికి యుద్ధప్రాతిపదికన చర్యలు

జగన్‌తో అంటకాగి నీటి చౌర్యానికి సహకరించిన బిఆర్ఎస్

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడి

## బెంగాల్లో దొంగ ఓట్లను చేర్పించిన బిజెపి




ఇసి సహకారంతో నకిలీ ఓటర్లను చేర్పించారు

వీటిని తొలగించకుంటే ..ఇసి ముందు ధర్నా చేస్తాం

బెంగాల్ సిఎం మమతా బెనర్జీ హెచ్చరిక

## మెట్రోను అడ్డుకున్నట్లు రుజువు చేస్తారా




కేంద్రాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా

సిఎం రేవంత్ స్థాయిని మరిచి విమర్శలు

మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



## వ్యాక్సిన్ దుష్ప్రభావంతో చనిపోయిన వారి సంగతేంటి

వారికి పరిహారంపై కేంద్రం స్పందించాలి

సుప్రీం ధర్మాసనం సూటి ప్రశ్న

2లో..

# తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

**3న ఓట్ల లెక్కింపు.. ఫలితాల ప్రకటన**

**హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల్లో ఆరు ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం జరిగిన పోలింగ్ పక్రియ ముగిసింది. ఆంధ్రప్రదేశ్ లో 3, తెలంగాణలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరిగింది. అయితే, సాయంత్రం 4 గంటల వరకు క్యూ లైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఏపీలో 2 గ్రాడ్యుయేట్, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ సమయం ముగిసే నాటికి పశ్చిమ గోదావరి జిల్లాలో 65.43 శాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖపట్నం జిల్లాలో 87.30 శాతం పోలింగ్ నమోదు అయింది. ఎన్‌టీఆర్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 61.99 శాతం నమోదు అయింది. మరోవైపు, తెలంగాణలోని మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ముగిసింది. ఉమ్మడి కరీంనగర్- మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 40.61 శాతం, ఇవే జిల్లాల్లో జరుగుతున్న టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 63.49 శాతం పోలింగ్ నమోదు కాగా, వరంగల్- నల్లగొండ- ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 76.35 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తెలిపారు. కాగా, వచ్చే నెల 3వ తేదీన తుది ఫలితాలను ఎన్నికల కమిషన్ వెల్లడించనుంది.



# ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో ప్రభుత్వం



నాగర్‌కర్నూలు: ఉన్న ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లోకి వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వలేదన్నారు. 'సహాయక చర్యలకు ఇబ్బంది అవుతుందని ఇన్ని రోజులు రాలేదు. ఆరు రోజులు గడిచినా చిక్కుకుపోయిన వారి ఆచూకీపై ఇప్పటికీ స్పష్టత లేదని అన్నారు. వారి కుటుంబాలు ఆందోళన చెందుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఎస్‌ఎల్‌బీసీ కోసం ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.3,300 కోట్లు ఖర్చు పెడితే.. భారాస ప్రభుత్వం రూ.3,900 కోట్లు ఖర్చు చేసింది. ఏపీ ప్రభుత్వం అక్రమంగా కృష్ణా జలాలు తరలించుకుపోతోంది. మన నీటిని ఏపీ తరలించుకుపోతుంటే ప్రభుత్వం ఆపటం లేదన్నారు. రాష్ట్ర ప్రాజెక్టులను కేంద్ర బోర్డుకు అప్పగించేందుకు ఆనాడు భారాస ప్రభుత్వం అంగీకరించ లేదన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తుంటే కాంగ్రెస్ సర్కారు నోరెత్తటం లేదు. కృష్ణా జలాలపై మేం నిలదీసిన తర్వాత కేఆర్‌ఎంబీ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేశారు. రాష్ట్ర హక్కులను కాపాడటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇదిలావుంటే బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున మందీమార్బలంతో టన్నెల్ వద్దకు రావడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అయితే ఆరు రోజుల తర్వాత తీసింది కేవలం తట్టెడు మట్టి మాత్రమేనని హరీష్ రావు అన్నారు. 8 మంది ప్రాణాలు కాపాడటం పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా.. అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అవినీతి, నిర్లక్ష్యంతో 15 నెలల్లోనే 4 ప్రాజెక్టులు కూలిపోయినయ్. ప్రమాద ఘటనలో చిక్కుకున్న 8 మంది కార్మికుల ప్రాణాలు కాపాడే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఆరు రోజులైనా ఇప్పటి వరకు సరైన డైరెక్షన్ లేదు. మంత్రులు పొద్దున వస్తున్నారు.. సాయంత్రం పోతున్నారు.. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ఏమైనా టూరిస్ట్ ప్లేసా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇక ఉన్న ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఏపీ ప్రభుత్వం అక్రమంగా కృష్ణా జలాలు తరలించుకుపోతోంది. మన నీటిని ఏపీ తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం ఆపడం లేదు.రాష్ట్ర హక్కులను కాపాడటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఆయన వెంట మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, శ్రీనివాసగౌడ్, నిరంజన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రెండుమూడు నెలల్లో టన్నెల్ పనుల పునఃప్రారంభం



హైదరాబాద్: రెండు, మూడు నెలల్లో ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ పనులు పునః ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేస్తామని అన్నారు.. పదేళ్లపాటు బీఆర్ఎస్ అధికారంలో ఉందని.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ అనుమతుల గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. అప్పుడు మాట్లాడని నేతలు ఇప్పుడు మాట్లాడటం విడ్డూరంగా ఎందని విమర్శించారు. మాజీ మంత్రి హరీష్‌రావు మాటలు పూర్తి అబద్దాలు, గొబెల్స్ ప్రచారమేనని విమర్శించారు. ఎస్ఎల్బీసీ ద్వారా 30 టీఎంసీలు గ్రావిటీ ద్వారా వస్తుంటే బీఆర్ఎస్ నేతలె పనులు వదిలిపెట్టి వెళ్లారని చెప్పారు. వాళ్లు సరైన పని చేసి ఉంటే తెలంగాణలో 30 టీఎంసీలు నీళ్లు వచ్చి మూడు నాలుగు లక్షల ఎకరాల నల్గొండ భూములు సాగులోకి వచ్చేవని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదాన్ని అందరికీ చూడటానికి అనుమతిస్తున్నామని చెప్పారు. వారి హయాంలో ఎన్ని ప్రమాదాలు జరిగినా ప్రతిపక్షంలో ఉన్న తమకు ఎలాంటి అనుమతులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. వాళ్ల హయాంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చుపెట్టి నామమాత్రపు పనులు చేశారని మండిపడ్డారు. వాళ్ల హయాంలో నీటిపారుదుల శాఖను నిర్వీర్యం చేసిన ఘనత కేసీఆర్, హరీష్ రావులకు దక్కుతుందని చెప్పారు. తాము ప్రజాస్వామ్యతంగా పారదర్శకంగా ముందుకు పోతున్నామని చెప్పారు. వాళ్లు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం బ్లాస్ట్ జరిగి.. 9 మంది చనిపోతే ఒక్కరూ కూడా ఎందుకు పరామర్శకు రాలేదని ప్రశ్నించారు. ఆరోజు రేవంత్ రెడ్డి వస్తుంటే కారులో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని గుర్తుచేశారు. దేవాదులలో ఏడు మంది చనిపోతే.. ఆస్తిపంజరాలు ఐదేళ్ల తర్వాత దొరికాయని చెప్పారు. అప్పుడు హరీష్ రావు ఎప్పుడైనా ఆ విషయం గురించి మాట్లాడావా అని నిలదీశారు. ఎన్నో ప్రమాదాలు జరిగినప్పుడు వారి హయాంలో అడిగే నాథుడే లేరన్నారు. ఇక్కడికి వచ్చి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మీరు జగన్‌తో కుమ్మక్కై ప్రగతిభవన్‌లో విందులు, వినోదాలు చేసుకుంటుంటే జగన్ కృష్ణానదిని దోచుకువెళ్లారని విమర్శించారు.. పాలమూరు రంగారెడ్డిలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ. 27,500 కోట్లు ఖర్చుపెట్టి ఒక ఎకరాకు కూడా నీరందించలేదని ధ్వజమెత్తారు.
ఎస్ఎల్‌బీసీకి కరెంట్ కట్ చేస్తే డీ ఓటరింగ్ చేయలేక పనులు ఆగిపోయాయని చెప్పారు. అప్పుడు జగదీశ్ రెడ్డి మంత్రిగా ఉన్నాడు ఏమి చేశారని ప్రశ్నించారు. తనకు హెలికాప్టర్‌లో తిరగాలని తనకు ఏ మాత్రం లేదని..తాను గతంలో పైలట్‌ను అని గుర్తుచేశారు. భారతదేశంలో టన్నెల్ ప్రమాదాల్లో అత్యంత నిపుణులను కలిగిన 11 ఏజెన్సీలను తీసుకువచ్చి సమర్థవంతంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు చెప్పిన మాటలు అబద్దాలు అని.. ఆ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు.

# వ్యాక్సిన్ దుష్ప్రభావంతో చనిపోయిన వారి సంగతేంటి

**న్యూఢిల్లీ:** కోవిడ్ వ్యాక్సినేషన్ దుష్ప్రభావాల కారణంగా చనిపోయిన వారికి పరిహారంపై కేంద్రం స్పందించాలని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. కరోనా వ్యాక్సిన్ తీసుకున్న దేశ ప్రజల్లో కొందరు టీకా పడకపోవడంతో దుష్ప్రభావాల కారణంగా చనిపోయారు. ఇలా చనిపోయిన వారి బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించేందుకు కేంద్రం ఏదైనా పాలసీ చేసిందో.. లేదో చెప్పాలని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం అడిషనల్ సోలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటిని అడిగింది. కోవిడ్-19 వ్యాక్సిన్ ఇచ్చిన తర్వాత తన భర్త ఆరోగ్యం క్షీణించి చనిపోయాడని, తనకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కేరళకు మిసెస్ సయ్యద్ సుప్రీం కోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ సుప్రీంలో విచారణకొచ్చిన సందర్భంలో ఎక్స్‌గ్రేషియాపై కేంద్రం స్పందించాలని ఆదేశించింది.కరోనా సమయంలో?ఎమ్జగ్ర÷న్సీ పేరుతో క్లినికల్ ట్రయిల్స్ లేకుండానే కొవిషీల్డ్ వ్యాక్సిన్‌కు కేంద్రం అనుమతి ఇచ్చిందని, దీంతో వ్యాక్సిన్ వేసుకున్న వారిలో దుష్ప్రభావం ఇప్పటికీ ఉందని అవేకెన్ ఇండియా మూమెంట్ ఆరోపించిన సంగతి తెలిసిందే. కొవిషీల్డ్ వ్యాక్సిన్ వేసుకున్న వారిలో గుండెపోటు, క్యాన్సర్, నరాల వ్యాధులు వంటివి వస్తున్నాయని అవేకెన్? ఇండియా మూమెంట్ ప్రతిధులు ఆరోపించారు. ఇప్పటికే చాలామంది మృతి చెందారని, వారికి కేంద్ర ప్రభుత్వంతో పాటు వ్యాక్సిన్ ?తయారీ సంస్థ నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వంతో పాటు వ్యాక్సిన్ ను ?ప్రమోట్? చేసిన సెలబ్రెటీలు కూడా సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

# మెట్రోను అడ్డుకున్నట్లు రుజువు చేస్తారా

**న్యూఢిల్లీ**: ఎవరిని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారు...ఎవరిని మీరు విమర్శిస్తున్నారని సిఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. మెట్రో రెండోదశను అడ్డుకున్నట్లు రుజువులు చూపాలని సవాల్ చేశారు. విస్తరణకు పైసా లేకున్నా పనులు ఎలా చేపడతారని కూడా ఎదురు ప్రశ్నించారు.
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. తాను ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ మెట్రో రెండోదశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. సీఎంగా ఉన్న వ్యక్తి అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకి సీఎం కావడం రాష్ట్ర ప్రజల దురదృష్టం. కేంద్ర ప్రభుత్వానికి ఒక విధానం ఉంటుంది.. దానికి అనుగుణంగానే వ్యవహరిస్తారు. రేవంత్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ దుందుడుకుగా వ్యవహరిస్తున్నారు. కేంద్రం నుంచి డబ్బులు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని ఎన్నికల్లో చెప్పారా?' అని కిషన్‌రెడ్డి నిలదీశారు. తెలంగాణకు సిఎం రేవంతా లేక తానా అని ప్రశ్నించారు. ప్రధాని మోడీ నాయకత్వంలో మైనింగ్‌లో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. గనుల శాఖలో నూతన పాలసీ తీసుకొచ్చామని.. 12 ఖనిజాల రాయల్టీని పెంచామని తెలిపారు. ఈ ఏడాది జీఎస్ఐ 448 ప్రాజెక్టుల్లో గనుల అన్వేషణ చేపట్టిందని పేర్కొన్నారు. గనుల అన్వేషణలో ప్రైవేట్ రంగాన్ని కూడా భాగస్వామ్యం చేస్తున్నామని.. ఇందులో భాగంగానే ఈ ఏడాది 12 ప్రైవేట్ కంపెనీలు గనుల అన్వేషణలో భాగస్వామ్యం అయ్యాయని తెలిపారు. ఆఫ్ షోర్ ఏరియాలో ఖనిజాల ఉత్పత్తిని పెంచుతున్నామన్నారు. పలు ఆఫ్ షోర్ మినరల్స్ గుర్తించి వేలం వేయబోతున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 103 బ్లాకుల గనులను వేలం వేశాయని.. ఈ వేలం పక్రియలో 14 రాష్ట్రాలు భాగస్వామ్యం అయ్యాయని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్??పై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. మెట్రో రెండోదశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్‌రెడ్డే అడ్డుకున్నారు.

# బెంగాల్లో దొంగ ఓట్లను చేర్పించిన బిజెపి



**కోల్‌కతా:**పశ్చిమ బెంగాల్ ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. ఎన్నికల సంఘం సాయంతో ఇతర రాష్ట్రాల నుంచి నకిలీ ఓటర్లను తమ రాష్ట్ర జాబితాలో భాజపా చేర్చుతోందని దుయ్యబట్టారు. వెంటనే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే ఎన్నికల సంఘం కార్యాలయం ముందు నిరవధిక దీక్ష చేపడతానని హెచ్చరించారు. తృణమూల్ కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడిన దీదీ భారత ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్‌ను నియమించడంపైనా ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘాన్ని కూడా భాజపా ప్రభావితం చేస్తోందని ఆరోపించారు. 2006లో భూసేకరణ వ్యతిరేక ఆందోళనల క్రమంలో చేపట్టిన 26 రోజుల నిరాహార దీక్షను ఆమె గుర్తుచేశారు. ఓటర్ల జాబితాను సరిచేసి, తప్పుడు ఓటర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈసీ కార్యాలయం ముందు దీక్ష చేపడతానని అన్నారు. ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు హరియాణా, గుజరాత్ ఓటర్లను తమ రాష్ట్ర జాబితాలో చేర్చుతోందని మమతా బెనర్జీ ఆరోపించారు. దిల్లీ, మహారాష్ట్రల్లోనూ భాజపా ఈ తరహా వ్యూహాలను అమలు చేసిందన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తే విజయం సాధించలేమని భాజపాకు తెలుసునని, అందుకే తప్పుడు జాబితాను రూపొందించే పనిలో పడిందన్నారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఇక్కడ రావని, బయట వ్యక్తులు (భాజపా) బెంగాల్‌ను స్వాధీనం చేసుకోవడాన్ని తాము అనుమతించబోమన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 294 స్థానాలకు 215 చోట్ల విజయం సాధిస్తామని మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు.

## కృష్ణాజలాల్లో తాగునీటికే ప్రాధాన్యం

**హైదరాబాద్:** తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ రెండు రాష్ట్రాల్లో ఉన్న పంటలను దృష్టిలో ఉంచుకొని శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డు సమావేశంలో నిర్ణయించారు. ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో బోర్డు ప్రత్యేక సమావేశం హైదరాబాద్ జలసౌధలో జరిగింది. తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఈఎన్సీ వెంకటేశ్వరరావు, ఇంజనీర్లు సమావేశానికి హాజరయ్యారు. రెండు జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకునే విషయమై సమావేశంలో చర్చించారు. మే నెలాఖరు వరకు తమకు 63 టీఎంసీలు కావాలని తెలంగాణ, 55 టీఎంసీలు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సీఈల సమావేశం అనంతరం వివరాలు సమర్పించాయి. ప్రస్తుతం రెండు జలాశయాల్లో కనీస వినియోగ మట్టానికి ఎగువన 60 టీఎంసీలకు పైగా నీరు ఉంది. ఉన్న కొద్ది పాటి నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని బోర్డు రెండు రాష్ట్రాలకు సూచించింది. తాగునీటికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, ఉన్న పంటలను దృష్టిలో పెట్టుకొని మిగిలిన నీటిని ప్రణాళికతో వాడుకోవాలని తెలిపింది. పక్షం రోజులకు ఒకసారి పరిస్థితులను సమీక్షించుకుంటూ ముందుకెళ్లాలని సూచించింది.

# హిందీ రుద్దడంతో స్థానిక భాషలు సర్వనాశనం

చెన్నై: ఏకపక్షంగా హిందీ భాష విధింపుతో ప్రాచీన భాషలు ఉనికిలేకుండా పోతున్నాయని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పేర్కొన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో బలవంతంగా హిందీని రుద్దడం వల్ల 100 ఏళ్లనాటి 25 భాషలు నాశనమయ్యాయని గురువారం నాడిక్కడ అన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్‌లు హిందీ రాష్ట్రాలు కావని, ఆయా రాష్ట్రాలకు చెందిన వాస్తవ భాషలు ఇప్పుడు గతానికి సంబంధించినవిగా మారాయని అన్నారు. హిందీ యుపి మాతృభాష కాదని, ఆ రాష్ట్ర ప్రాచీన భాషలైన భోజ్‌పురి, బుందేల్‌ఖండి (బుందేలీ) భాషలను కోల్పోయిందని అన్నారు. ఉత్తరాఖండ్ కుమావోనిని కోల్పోయిందని, రాజస్థాన్, హర్యానా, బీహార్, ఛత్తీస్‌గఢ్‌లలో స్థానిక భాషల ఉనికి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జాతిని, సంస్కృతిని నాశనం చేయడానికి భాషలపై దాడికి దిగుతోందని మోడీ ప్రభుత్వానికి చురకలంటించారు. తమిళం పట్ల ప్రధాని మోడీకి గౌరవం ఉందన్న వ్యాఖ్యలపై ఉత్తరప్రదేశ్‌లో ప్రయాగ్‌రాజ్‌లో బుధవారం ముగిసిన కుంభమేళాలో, తమిళ సంగమం (వారణాసిలో) సమయంలో హిందీయేతర భాషల్లో బోర్డులు ఏర్పాటు చేశారా? అని కేంద్రాన్ని ప్రశ్నించారు. హిందీని విధించడంపై కొన్ని అభ్యంతరాలను లేవనెత్తారు. ఏ రాష్ట్రంలోనైనా పాఠశాల విద్యార్థులు ఏ భాషనైనా నేర్చుకోవచ్చని సూచిస్తున్నారు. కానీ వాస్తవానికి తమిళాన్ని ఓ స్జబెక్టుగా అందించడం లేదని అన్నారు. నూతన జాతీయ విద్యావిధానంలోని త్రిభాషా ఫార్ములా ప్రకారం అన్ని రాష్ట్రాలు సంస్కృతానికి ప్రాధాన్యత ఇస్తాయని అన్నారు. ద్రావిడ ఉద్యమం ద్వారా మాత్రమే తమిళం రక్షించబడుతుందని అన్నారు. అండమాన్‌లో తప్ప ఎక్కడా తమిళం నేర్పడం లేదని, కేంద్రీయ విద్యాలయాల్లో తమిళ భాషా ఉపాధ్యాయులు లేరని అన్నారు. పాఠశాలల్లో కనీసం 15 మంది విద్యార్థులు తమిళాన్ని ఎంచుకుంటేనే ఉపాధ్యాయులను నియమిస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి చెప్పారని అన్నారు. రాజస్థాన్‌లోని పాఠశాలల్లో ఉర్దూ స్థానంలో సంస్కృత ఉపాధ్యాయులను నియమించారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా, తమిళనాడు లోని అధికార డీఎంకేల మధ్య హిందీ భాష విషయంలో మాటల యుద్ధం నడుస్తోన్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఇలా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు గురువారం ఎక్స్ వేదికగా ఆయన పోస్టు పెట్టారు. '100 ఏళ్లలో ఉత్తర భారతంలో 25 భాషలు కనుమరుగయ్యాయి. భోజ్‌పురి, మైథిలీ, బుందేలీ, గర్వాలీ, కుమావోని, మాగాహి, మార్వారీ, మాల్వీ, ఛత్తీస్‌గఢి, సంథాలీ, అంజికా ఇలా అనేక భాషలు మనుగడ కోసం ఎదురుచూస్తున్నాయన్నారు. తమిళనాడుకు అలాంటి పరిస్థితి రాకూడదనే ప్రతిఘటిస్తున్నాం. జాతి, సంస్కృతిని నాశనం చేయడానికి భాషలపై దాడి చేస్తున్నారు' అని
స్టాలిన్ రాసుకొచ్చారు. తాము ద్విభాషా సూత్రానికే కట్టుబడి ఉంటామని, హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డీఎంకే ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.మరోవైపు.. భాజపా, డీఎంకేల మధ్య వివాదం చిన్నపిల్లల కొట్లాటలా ఉందంటూ తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ వ్యాఖ్యానించారు.

## నోరుంది కదాని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా ?

మచిలీపట్నం: చట్టబద్ధంగానే పోసాని కృష్ణమురళి అరెస్ట్ జరిగిందని, గతంలో ఆయన మాట్లాడిన తీరును రాష్ట్ర ప్రజలు ఎవరూ మరచిపోరని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఇలానే ఉంటుందన్నారు. ఆడబిడ్డలపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టే ఏ ఒక్కరినీ క్షమించమని.. ఆడబిడ్డల సంరక్షణ, సమాజ శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. సినీ రచయిత, నటుడు, వైఎస్సార్‌సీపీ నేత పోసాని కృష్ణ మురళీ అరెస్టు పై
స్పందించిన ఆయన మచిలీపట్నంలో మీడియాతో మాట్లాడుతూ.. అధర్మంగా, దుర్మార్గంగా వ్యవహరించిన ప్రతి ఒక్కరినీ ధర్మం శిక్షిస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లను పోసాని ఇష్టం వచ్చినట్టు మాట్లాడి దూషించాడని, ఇంట్లో ఉన్న ఆడ బిడ్డల గురించి కూడా చాలా అసహ్యంగా మాట్లాడాడని మంత్రి మండిపడ్డారు. సోషల్ మీడియాలో ఆడబిడ్డలపై అనుచిత పోస్టులు పెట్టే ఏ ఒక్కరినీ ఉపేక్షించమని స్పష్టం చేశారు. ఆడబిడ్డలకు రక్షణ
కల్పించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటోందని, రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయాలనుకుంటే అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే అందరినీ లోనికి పంపించేవాళ్లమని చెప్పారు. ప్రజాస్వామ్యబద్ధం గానే కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. వైసీపీ నేతలు చేసిన పాపాలే వాళ్లని వెంటాడు తున్నాయని, కూటమి పాలనలో ప్రజలంతా సంతోషంగా, ఆనందంగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# శరవేగంగా భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు

**విజయనగరం:** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజయనగరం జిల్లా భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులు ముమ్మరంగా
సాగుతున్నాయి. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగిన సూచనలు చేస్తున్నారు. సిఎం చంద్రబాబు కూడా త్వరగా దీనిని పూర్తి చేసేలా ఆదేశాలు ఇస్తున్నారు. మొదటి విడత కింద రూ.4,650 కోట్లతో జీఎమ్మార్ సంస్థ ఈ పనులు చేపట్టింది. 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామని ఆ సంస్థ ప్రకటించినా, జనవరి నాటికే పూర్తి చేయించాలన్న సంకల్పంతో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పిస్తోంది. ఎన్‌హెచ్16 నుంచి విమానాశ్రయం వరకు అనుసంధాన రహదారికి భోగాపురం మండలంలోని నాలుగు గ్రామాల పరిధిలో 60.08 ఎకరాలు సేకరించారు. ఇందులో 20.22 ఎకరాలకు పరిహారం చెల్లించారు. సవరవిల్లి పరిధిలో 39.86 ఎకరాలకు సంబంధించి 45 మందికి చెల్లించాల్సిన రూ.19.89 కోట్ల పరిహారాన్ని న్యాయస్థానంలో డిపాజిట్ చేశారు. ప్రత్యామ్నాయ రోడ్లకు రావాడ, కవులువాడల్లో 3.13 ఎకరాల తీసుకుని 0.78 ఎకరాలకు రూ.47.84 లక్షలు చెల్లించారు. రూ.3.19 కోట్లు చెల్లించాల్సి ఉంది. ముంజేరు వద్ద ల్యాండ్ పార్శిల్-1 వరకు రోడ్డు నిర్మాణానికి 1.11 ఎకరాలను గత నెలలో రైతులు అప్పగించగా, వారికి రూ.71.25 లక్షల పరిహారం చెల్లించాలి. బసవపాలెం వద్ద విమానాశ్రయం సిబ్బంది నివాస గృహ సముదాయం నిర్మాణానికి 24.30 ఎకరాలు గుర్తించారు. మరోవైపు 132/33 కేవీ విద్యుత్తు ఉప కేంద్రం నిర్మాణానికి 4.50 ఎకరాలు సేకరించగా, అందుకోసం ప్రభుత్వం రూ.70.21 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. జాతీయ రహదారి నుంచి విమానాశ్రయం వరకు ట్రంపెట్ నిర్మాణానికి 19.75 ఎకరాలు సేకరించారు. వాటికి పరిహారంగా రూ.14.43 కోట్ల మేర ప్రభుత్వం చెల్లించనుంది. మరికొంత భూమికి
రూ.22 కోట్లు అవసరం. ఫేజ్-1లో మార్చి తొలి వారం నుంచి రోజూ 1.7 ఎంల్‌డీల నీటి సరఫరాకు ఆర్‌డబ్ల్యూఎస్ ఇప్పటికే ట్రయల్‌రన్ పూర్తి చేసింది. ఫేజ్-2లో 3.3 ఎల్‌ఎండీలు అవసరమని జీఎమ్మార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఆ మేరకు తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు నుంచి సరఫరాకు ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తంగా పనుల వేగంతో అనుకున్న సమయానికన్నాముందే విమానాశ్రయం అందుబాటులోకి రానుంది. దీంతో ఉత్తరాంధ్ర గతి మారుతుందని భావిస్తున్నారు.

# ఇప్పటి నుంచి దేవాదాయశాఖకు చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయం లెక్కలు చెప్పాల్సిందే..!




హైదరాబాద్:పాతబస్తీలోని ఛార్మినార్‌ను ఆనుకుని ఉన్న భాగ్యలక్ష్మి ఆలయం అంటే తెలుగు రాష్ట్రాల్లో ప్రతీ హిందువుకూ ఓ సెంటిమెంట్. మైనార్టీలు అధికంగా ఉన్న ప్రాంతంలో ఏర్పాటైన ఆలయం కావడం వల్లనో, లేక కోరిన కోర్కెలు తీర్చే మహిమగల దేవతగా పేరొందడం వల్లనో, భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం దర్శానికి నిత్యం భక్తులు భారీగా తరలివస్తుంటారు. అంతేకాదు బీజేపీ కేంద్ర పెద్దలు అమిత్ షా, నడ్డా వంటి కీలక నేతలు సైతం హైదరాబాద్ వచ్చారంటే తప్పకుండా ఛార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకోకుండా వెళ్లరు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం బీజేపీ నేతలకు ఆనవాయితీగా వస్తోంది. అంతేకాదు ఇటీవల కాలంలో పొలిటికల్ పార్టీల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లకు, ప్రమాణాలకు భాగ్యలక్ష్మి ఆలయం వేదికగా మారింది. అంతలా హిందువుల సెంటిమెంట్ ఈ ఆలయంతో పెనవేసుకుని ఉంది. హిందూ, ముస్లింల ఐక్యతతోపాటు, మత విద్వేషాలు చెలరేగకుండా చూడాల్సిన సున్నితమైన ప్రదేశం కూడా ఈ భాగ్యలక్ష్మి ఆలయం. ఇంతలా ప్రధాన్యత ఉన్న భాగ్యలక్ష్మి ఆలయం తాజాగా దేవాదాయశాఖ ఆధీనంలోకి వెళ్లనుంది. ఇకపై హైదరాబాద్ పాతబస్తీలో చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయ నిర్వహణ దేవాదాయశాఖ పరిధిలోకి రానుంది. ఈ మేరకు దేవాదాయ శాఖను ట్రైబ్యూనల్ ఆదేశిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. భాగ్యలక్ష్మి ఆలయ చరిత్ర గురించి మాట్లడుకుంటే..1960 సంవత్సరంలో చార్మినార్ వద్దనున్న ఈ అమ్మవారి ఆలయ పరిధిలో బస్సు ప్రమాదం జరగడంతో అమ్మవారి విగ్రహం కూలిపోయింది. స్థానిక భక్తులు విరాళాలు సేకరించి అమ్మవారి విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించారు. అంతకుముందు పోచమ్మ పేరుతో ఉన్న అమ్మవారి పేరును అప్పటి నుంచి భాగ్యలక్ష్మి అమ్మవారిగా మార్చారు. అలా నాటి నుంచి ఆలయ నిర్వహణ బాధ్యతలు చూసే మహంత్ రామ్‌చంద్ర దాసు, ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజ్ మోహన్ దాసు అనే వ్యక్తిని పూజారిగా నియమించారు. టెంపుల్ ట్రస్టీ మీద గతంలో ఉన్న సుప్రీంకోర్టు తీర్పు కారణంగా హెరిడెటరీ ట్రస్టీ ఆర్డర్స్‌తో ఆలయాన్ని తన ఆధీనంలోకి తీసుకొని ఆదాయాన్ని రాజ్ మోహన్‌దాసు ఒక్కరే అనుభవిస్తూ వచ్చారు. దీనిపై మహంత్ రామ్‌చంద్ర దాసు కుమార్తె భాగ్యలక్ష్మి ఆలయం అజామాయిషీ చేస్తున్న వారిపై కోర్టును ఆశ్రయించారు. కోట్లాది రూపాయాల ఆలయ నిధులను ప్రస్తుత నిర్వహకులు దుర్వినియోగం చేస్తున్నట్టు సాక్షాధారాలను కూడా ట్రబ్యునల్ దృష్టికి తీసుకెళ్లడంతో భాగ్యలక్ష్మి ఆలయాన్ని దేవాదాయ శాఖకు అప్పగించాలని తాజాగా తీర్పు ఇచ్చినట్టు దేవాదాయశాఖ అధికార వర్గాల సమాచారం. ప్రస్తుతం ఉన్న భాగ్యలక్ష్మి ఆలయ నిర్వహణ బాధ్యతను మహంత్ మనోహర్ దాసు, మహంత్ రామ్‌చంద్రదాసు నుంచి దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోనుంది. 1960 దశకం నుంచి వీరు ఆలయ నిర్వహణ భాధ్యతలు చూస్తున్నారు. ఇప్పుడు నిర్వహణ బాధ్యతలను దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకువచ్చేందుకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ఆలయానికి తక్షణమే ఈఓను నియమించి ఆలయంలో ఎటువంటి అవకతవకలులేకుండా , అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళ్ళాలని దేవాదాయ శాఖ కమిషనర్‌ను ట్రైబ్యునల్ ఆదేశించింది. ఈ ఆలయ ఆదాయాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న ఫిర్యాదులపై కోర్టు విచారణ అనంతరం ఈ ఆదేశాలు జారీ అయినట్టు ఆలయ వర్గాలు తెలిపాయి. అంతేకాదు ఇప్పటి వరకూ ఆలయ ఆదాయం, ఖర్చులు ఇతర వివరాలను సేకరించడంతోపాటు భక్తుల విరాళాలు, నిధుల దుర్వినియోగంపై విచారణ జరపడంతోపాటు, ఒకవేళ అవకతవకలు జరిగితే తగిన చర్యలు తీసుకోవాలని ట్రైబ్యునల్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

జాతీయ దినపత్రిక Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
ఉదయం న్యూస్

# సంపాదకీయం

## వాణిజ్య పంటలకు మార్కెట్ కల్పించలేని పాలకులు !

ప్రభుత్వాలు ప్రకటనలు గుప్పించి అధికారంలోకి వస్తున్నా..అన్నదాతల విషయంలో ఏ ప్రభుత్వం కూడా ముందుచూపుతో వ్యవహరించడం లేదు. దీనికంతటికి ఈ దేశంలో సమగ్ర వ్యవసాయ విధానం లేదు. ఏ పంటలు పండించాలి..ఏ పంటలు ఎగుమతి చేయాలన్న దానిపై పాలకులకు అవగాహన లేకుండా పోతోంది. రైతుల నుంచి సమాచారం వచ్చినా పట్టించుకోవడం లేదు. ప్రధానంగా మనదేశంలో వరి,గోధుమ, జొన్నలు లాంటి తృణధాన్యాలతో పాటు, వాణిజ్య పంటలకు కూడా అవకాశం ఉంది. మన నేతలు అన్ని పంటలకు అనువుగా ఉన్నాయి. ప్రధానంగా వాణిజ్య పంటలను విపరీతంగా పండించే ఛాన్స్ ఉంది. మిర్చి, పసుపు, పత్తి, అల్లం వెల్లుల్లి లాంటి పంటలను కూడా ఎగుమతులు చేసేలా పండించుకునే వీలుంది. రైతులు చెమటోడ్చి ఈ పంటలను ఏటా పండిస్తూనే ఉన్నారు. అయినా పంటల దిగుబడి రాగానే మద్దతు ధరల పేచీ..ఎగుమతుల విధానంలో పేచీ...ఇలా సవాలక్ష కొర్రీలతోరైతులను ఆగం చేస్తున్నారు. ఇంతెందకు ఇటీవల ఎపిలో మిర్చి పండించిన రైతులకు ప్రభుత్వాలు చుక్కలు చూపుతున్నాయి. తెలంగాణలో మిర్చితో పాటు పత్తి, పసుపు పంటలకు సకాలంలో గిట్టుబాట ధరలు రావడం లేదు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ గురించి కబుర్లు చెబుతున్న సిఎం చంద్రబాబు నాయుడు మిర్చి సేకరణ విషయంలో పూర్తిగా విఫలం అయ్యారు. తెలంగాణలోనూ అదే పరిస్థితి. పండించిన పంటలను కొనుగోలు చేసి, పేదలకు తక్కువ ధరలకు అమ్మడం కూడా ఓ రకంగా ఆదుకోవడమే అవుతుంది. ఎగుమతులను పెంచుకోవడం ద్వారా రైతులకు అండగా నిలవవచ్చు. కానీ అలా జరగడం లేదు. రూపాయికే కిలో బియ్యం ఇస్తున్న ప్రభుత్వం ఈ దండగమారి పథకాన్ని ఎత్తేయడం లేదు. ఉపాధిహామీతో పనికిరాని పనులు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఉచిత పథకాలతో కూలీలు కూడా దొరకడం లేదని సుప్రీం జడ్జి వ్యాఖ్యానించినా మొద్దు నిద్ర వీడడం లేదు. తమ భద్రతకు వేలకోట్లు ఖర్చు చేస్తున్న నాయకులు రైతుల కోసం మాత్రం బిచ్చం వేసినట్లుగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఎపిలో మిర్చి రైతులు గిట్టుబాటు ధరలు లేక ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో కూడా ఇప్పుడు మిర్చి బాగా పండింది. నిజానికి వ్యవసాయాధారిత పరిశ్రమలను పెట్టి పంటలను కొనుగోలు చేసి, మిర్చి పౌడర్‌ను తక్కువ ధరలకు ప్రజలకు అందించవచ్చు. దీంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. మార్కెట్లో డబ్బు చెలామణి అవుతుంది. ప్రభుత్వం, ప్రైవేట్ రంగంలో ప్రోత్సాహకాలతో పంటలను అమ్మించే ప్రయత్నం చేయవచ్చు. దిగుమతులు తగ్గించి, ఎగుమతులు పెంచితే విదేశీ మారకం పెరగగలదు. కానీ అలా చేయడం లేదు. ఎపిలో పీకల్లోతు కష్టాల్లో ఉన్న మిర్చి రైతులను బేషరతుగా ఆదుకోవడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టడం, రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూడడం కూడా తప్పే. ఇలాంటి సందర్భంలో ఎలా ఆదుకోవాలన్న ఆలోచన  లేకుండాపోతోంది. లక్షల రూపాయలు పెట్టుబడి పెడితేగాని మిర్చి సాగు సాధ్యం కాదు. నారు నాటినప్పటి నుండి పంట చేతికివచ్చేంతవరకు మిర్చి రైతుది దినదిన గండం బతుకే! చీడ, పీడలు, తెగుళ్ల బెడద ప్రతిరోజూ వెంటాడుతున్నది. వీటన్నింటిని అధిగమించి యార్డు దాకా తెచ్చిన సరుకుకు నామమాత్రపు ధర కూడా పలకకపోతే సాగు చేసిన రైతు పరిస్థితి ఏమిటన్న ఆలోచన చేసేదెవరు. ఆదుకోవాలని కోరితే పండిన పంటలో పావు వంతే కొంటామనడం ఏ విధమైన ఊరడంపో అర్థం కాదు.  మిగిలిన పంటను ఎవరికి అమ్ముకోవాలన్నది వారే చెబితే బాగుండేది.  గత ఏడాది గరిష్టంగా క్వింటాకు 28 వేల రూపాయలు ధర పలికితే, ఇప్పుడు కేవలం 11,781 రూపాయల రేటు ఎలా నిర్ణయించారు. దీనికి ప్రాతిపదిక ఏమిటన్నద ఇపాలకులు వివరించాలి. అది కూడా నెలరోజుల వరకే కొంటామని చెప్పడం మరీ దారుణం. ఈ తరహా విధానాలు మిర్చి రైతాంగానికి పెనుశాపంగా మారాయి. కేంద్ర ప్రభుత్వం మద్దతుగా ప్రకటించిన 11,781 రూపాయలను ప్రామాణికంగా తీసుకుని గత ఏడాది ధరలతో పోలిస్తే ఎకరాకు రెండు లక్షల రూపాయల నష్టం వస్తుందని రైతులు లెక్కలు వేసి చెబుతున్నారు. ఇంత ఘోరంగా పరిస్థితులు ఉంటే, రాష్ట్రంలో ఏ రైతు కూడా కష్టాల్లో లేరని ఉభయ సభల నుద్దేశించి చేసిన ప్రసంగంలో గవర్నర్ చేత రాష్ట్ర ప్రభుత్వం చెప్పించడం మరీ దారుణం! ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం గుర్తించాలి. తక్షణం నాఫెడ్, మార్క్‌ఫెడ్‌లను రంగంలోకి దించి రైతాంగం కోరుతున్నట్లు క్వింటాకు కనీసం 20 వేల రూపాయల చొప్పున చెల్లించి, మొత్తం పంటను కొనుగోలు చేయాలి. అన్ని రకాల షరతులను ఎత్తివేయాలి. దీనికోసం అవసరమైతే కలిసివచ్చే శక్తులను కలుపుకుని కేంద్రంపై ఒత్తిడి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం కావాలి. పాలక కూటమికి రాజకీయంగా ఇబ్బంది అనుకుంటే రైతులను, అన్ని రాజకీయ పార్టీలను సమీకరించి కేంద్రం వద్దకు వెళ్లాలి. ఢిల్లీ పాలకుల మెడలు వంచి మిర్చి రైతులకు న్యాయం జరిగేలా చూడాలి. ఒకసారి రైతు ఈ ధరకు పావు వంతు సరుకును అమ్మిన తరువాత మిగిలిన సరుకుకు ఎంత ధర పలుకుతుందో తెలియంది కాదు. ట్రేడర్లు అంతకన్నా తక్కువకే కొంటారు తప్ప ధరలు పెంచరు. నెలరోజుల గడువు ముగిసిన తరువాత మార్కెట్‌కు వచ్చే సరుకు పరిస్థితి ఏమిటన్న ఆలోచన కూడా చేయరంటే...వీరికి పంటలపై  ఎలాంటి అవగాహన ఉందో తెలుసుకోవచ్చు.  ఉదయం లేచింది మొదలు మార్కెట్ ఎకానమి సూత్రాలను వల్లించే కేంద్ర ప్రభుత్వ పెద్దలకు మార్కెట్ ఒడిదుడుకులు, పంటల గురించి అవగాహన లేదనుకోవాలి.  లాభాల పంటను, రైతులకు నష్టాల మంటను మిగల్చడం కాక మరోటి కాదు.  ఆర్థికంగా రాష్ట్రం అనేక కష్టాలు ఎదుర్కొంటుంటే వర్కింగ్ కేపిటల్‌ను ఏర్పాటు చేసుకోవాలనడం, ఖర్చులో సగభాగాన్ని రాష్ట్రమే భరించాలని కేంద్రం షరతులు పెట్టడం మరింత దుర్మార్గం. ఇంత నిర్దయగా కేంద్రం వ్యవహరించినా, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు పెదవి విప్పడానికి సైతం సిద్ధపడకపోవడం బాధాకరం! తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ తీరు, రైతులను ఆదుకనేలా లేదు. సొంతంగా పంటల కొనుగోలు విధానాలు అవలంబించాలి. గుంటూరు మిర్చి యార్డు నుండి చైనా, శ్రీలంక, బంగ్లాదేశ్, ఇండోనేషియా, థారులాండ్‌లకు మిర్చి ఎగుమతులు అత్యధికంగా జరుగుతాయి. 2023–24 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం నుండి 1.79 లక్షల టన్నుల మిర్చిని చైనా దిగుమతి చేసుకుంది. వీటి విలువ 4,123 కోట్ల రూపాయలు! అయితే, అమెరికాతో అంటకాగే విధానాల్లో భాగంగా చైనాతో పాటు పలు ఇతర దేశాలకు చేసే ఎగుమతులపై కేంద్ర ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టింది. ఫలితంగా ఎగుమతుల మార్కెట్ భారీ స్థాయిలో క్షీణించి, నిల్వలు పేరుకుపోయాయి. రైతాంగం ఆందోళన నేపథ్యంలో చైనాతో ఆర్డర్లను పునరుద్ధరించడానికి రాష్ట్ర మార్కెటింగ్ అధికారులు ప్రయత్నించినప్పటికీ కేంద్రం నుండి సానుకూల స్పందన రాలేదని చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. సమగ్ర పంటల విధానం అవలంబించాలి. ఎగుమతులు దిగుమతులపై సమీక్షించాలి. అప్పుడే వ్యవసాయరంగం పురోగమించగలదు.

# గ్రామాల్లో టిడిపి మరింత బలపడాలి

**రాయచోటి, ఫిబ్రవరి 27: (ఉదయం ప్రతినిధి)**



గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ మరింత బలపడాలని అందుకు నాయకులు కార్యకర్తలు తీవ్రంగా శ్రమించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి కోరారు. అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం లోనిగాలివీడు మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు కార్యకర్తలు మరింత కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. గురువారం గాలివీడు మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని అలాంటి కార్యకర్తల అభివృద్ధికి తాను ఎల్లవేళలా ముందుండి సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు గ్రామాల్లోని కార్యకర్తలు ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి వాటి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని పార్టీని మరింత ఉన్నత స్థితికి ప్రతిష్ట స్థితికి తీసుకెళ్లాలని కోరారు. గాలివీడు మండలం అంటే తమకెంతో అభిమానమని గాలివీడు మండలాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానన్నారు.
మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలన్నారు.
మండలంలోని యువతీ, యువకులు ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు పొంది తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగా శాశ్విత గుర్తింపు పొందాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మండలంలోని పలువురు ప్రజలు తమ సమస్యల పరిష్కారార్థం మంత్రివర్యులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మహాశివరాత్రి రెండవ రోజు ఉత్సవాలలో సందర్భంగా సంబేపల్లి మండలం, కొండ్రువాండ్లపల్లె శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ్రువాండ్లపల్లె గ్రామ ప్రజలు మంత్రివర్యులకు గజమాలతో ఘన స్వాగతం పలికారు.
ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మహాశివరాత్రి రెండవ రోజు ఉత్సవాలలో సందర్భంగా సంబేపల్లి మండలంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు మంత్రివర్యులకు పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం చిన్నమండెం మండలం, దేవగుడిపల్లి గ్రామంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 10 వేలకు పైగా ప్రజలు హాజరయ్యారు . అన్నదానానికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రాయచోటి పట్టణంలోని టి.సుండుపల్లె రోడ్డు నందు నూతనంగా నిర్మించిన ప్లే వుడ్ అండ్ గ్లాసెస్ షాపును రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు షాపు నిర్వాహకులు పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు. హిందుస్థాన్ హార్డ్వేర్ ప్లే వుడ్ మరియు గ్లాసెస్ షాపు దినదినాభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిన్నమండెం మండలంలోని శ్రీ మాలే పెద్దయ్యస్వామిగుడిలో నూతన మోటార్ బిగించి గుడికి శాశ్విత నీటి సమస్య పరిష్కరించడం జరిగింది. శ్రీ మాలేపెద్దయ్యస్వామిగుడికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడం జరుగుతుందని దీంతో భక్తులకు నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు నూతన మోటార్ ద్వారా  మంత్రివర్యులు శాశ్వత నీటి సమస్య పరిష్కరించడం జరిగింది. రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం చిన్నమండెం మండలం, దేవగుడిపల్లెలో శ్రీ శ్రీ శ్రీ మాలేపెద్దయ్యస్వామి తిరుణాల మహోత్సవం సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా మంత్రివర్యులు వారి కుటుంబ సభ్యులు శ్రీశ్రీశ్రీ మాలే పెద్దయ్య స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా పుణ్య కార్యమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిన్నమండెం మండలం, దేవగుడిపల్లెలో శ్రీ శ్రీ శ్రీ మాలేపెద్దయ్యస్వామి తిరుణాల మహోత్సవం సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూదేవగుడిపల్లెలో శ్రీ శ్రీ శ్రీ మాలేపెద్దయ్యస్వామి తిరుణాల మహోత్సవం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.
సాంప్రదాయబద్ధంగా గోపూజలు చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని మంత్రివర్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తల సహకారంతో అత్యంత ఘనంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. అన్నదాన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారుఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి దంపతులు

# ఆడపిల్ల అనగానే చిన్న చూపు చూడకుండా మగ పిల్లలతో సమానంగా స్వేచ్ఛను ఇవ్వాని ఇంచార్జ్ అదనపు ఎస్పీ: ఉమామహేశ్వరరావు

**ఉదయం న్యూస్ వనపర్తి**



“లింగ వివక్షత లేని సమాజం కోసం పోస్టర్స్ విడుదల లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహనసమాజంలో రోజురోజుకు తగ్గిపోతున్న బాలికల శాతాన్ని పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని ప్రవేశపెట్టిందని దీనిని పటిష్ఠంగా అమలు చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వనపర్తి డిసిఆర్బి డిఎస్పి ఇన్చార్జ్ అదనపుఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. వనపర్తి, 27, ఫిబ్రవరి: గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనములో బేటి బచావో- బేటి పడావో పథకం ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లాలోని
ఆశా వర్కర్స్ ,ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్ కు మహిళ శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రంజిల్లాలోని అంగన్వాడి సూపర్వైజర్స్, ఆశా కార్యకర్తలకు అంగన్వాడి టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించి వారి ఆధ్వర్యంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ గారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో బాలికల నిష్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని దానిని పెంచే విధంగా ప్రతి ఒక్కరూ అందరికీ అవగాహన కల్పించాలని చెప్పారు. అదే విధంగా జిల్లాలో కూడా 1000 మంది బాలులకు 888 మంది మాత్రమే బాలికల శాతం నమోదైనట్లు ఆయన పేర్కొ న్నారు. ఈనిష్పత్తి ఇదే విధంగా కొనసాగినట్ల యితే భవిష్యత్లో బాలికల సంఖ్య పూర్తిగా తగ్గిపోయేప్రమాదం ఉందని అన్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో కొంత మంది ఆర్ ఎంపి వైద్యులు, స్కానింగ్ సెంటర్లు గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలు చేసి ఆడపిల్లని నిర్ధారించడంతో తల్లిదండ్రులు భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం1994లో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం ( పిసి పి ఎన్ డిటి యాక్ట్ 94) తీసుకొచ్చిందన్నారు. దీనిని పటిష్ఠంగా అమలు చేయడంలో వైద్యులు, పోలీసులు, న్యాయవాదుల పాత్ర కీలకమైనది పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ ఎంపి వైద్యులపై, స్కానింగ్ సెంటర్లపై సరైన నిఘా లేకపోవడం వల్లే విచ్చలవిడిగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తూ బాలికల నిష్పత్తి పడిపోవడానికి కారణం అయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఇమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్ పరమాల మాట్లాడుతూ.. లింగ నిర్ధారణ వల్ల కలిగే సామాజిక ఆర్థిక ఆరోగ్యపరమైన నష్టాల గురించి చెబుతూ, అనేకసార్లు గర్భం ధరించడం, అబార్షన్ చేయించుకోవడం వల్ల స్త్రీ ఆరోగ్యం నష్టపోతుంది. సమాజంలో స్త్రీల జనాభ తగ్గడం లైంగిక సంబంధ నేరాల పెరుగుదలకు స్త్రీలపై హింస పెరుగుదలకు కారణం అవుతుంది. గర్భం కొనసాగించడం తల్లి శారీరకలేదా మానసిక ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగించే అవకాశం ఉంటుంది. అబార్షన్ అనేది ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రభుత్వ అనుమతించిన ఆసుపత్రిలో లేదా క్లినిక్కో మాత్రమే అబార్షన్ చేయవచ్చు.
అర్హత ఉన్న డాక్టర్ మాత్రమే అబార్షన్ చేయవచ్చు .మంత్రసానులో, నర్సులు ,నకిలీ డాక్టర్లు, అబార్షన్ చేయడం నేరంమని
ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం, భరోసా, డి సి పియు, వారి సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి,కె.సుధారాణి, షీ టీమ్ ఎస్సై, అంజద్, సూపర్డెంట్ అరుంధతి, సిడిపిఓస్, లక్ష్మమ్మ, బాలేశ్వరి, హజీరా,
డిస్టిక్ ఇమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్ పరిమళ, సిహెచ్ఓ, జ్యోతి, డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్, భాస్కర్, జెండర్ స్పెషలిస్ట్, శ్రీ వాణి, సలోమి, డిసిపిఓ రాంబాబు,భరోసా సెంటర్ కోఆర్డినేటర్, శిరీష, షీ టీం, సిబ్బంది, శ్రీనివాస్, భరోసా సిబ్బంది,జిల్లా అంగన్వాడి సూపర్వైజర్, ఆశ వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఓర్నాయనో చిట్టీలు కడుతున్నారా..?

## హైదరాబాద్‌లో తాపీ మేస్త్రీ ఏం చేశాడంటే..!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




చేసేది తాపీ పని హైదరాబాద్ వచ్చి సెటిలయ్యాడు ఈ క్రమంలో మరో దందా మొదలుపెట్టాడు అదేంటంటే అధిక వడ్డీ. చిట్టీలు ఇక యవ్వారం మామూలుగా లేదు డబ్బులే డబ్బులు వేలు లక్షలు పోయ్యాయి, ఇక కోట్లే కోట్లు డబ్బే డబ్బు అంటూ అతని తీరు సాగింది. అయితే ఈ క్రమంలోనే మొత్తం పోగేసుకోవాలన్న ఆశ పుట్టింది ఇంకేముంది కట్ చేస్తే?
చేసేది తాపీ పని హైదరాబాద్ వచ్చి సెటిలయ్యాడు. ఈ క్రమంలో మరో దందా మొదలుపెట్టాడు అదేంటంటే, అధిక వడ్డీ చిట్టీలు ఇక యవ్వారం మామూలుగా లేదు, డబ్బులే డబ్బులు వేలు లక్షలు పోయ్యాయి. ఇక కోట్లే కోట్లు, డబ్బే డబ్బు అంటూ అతని తీరు సాగింది. అయితే ఈ క్రమంలోనే మొత్తం పోగేసుకోవాలన్న ఆశ పుట్టింది ఇంకేముంది కట్ చేస్తే రూ.70 కోట్లకు కుచ్చుటోపీ పెట్టాడు. ఆ తాపీ మేస్త్రీ, దీంతో బాధితులు లబోదిబోమంటూ తల పట్టుకుంటున్నారు. తాపీ పని చేస్తూ హైదరాబాద్ లో స్థిరపడిన ఓ వ్యక్తి అధిక వడ్డీ, చిట్టీల పేరుతో డబ్బులు వసూలుచేసి, రూ.70 కోట్లకు కుచ్చుటోపీ పెట్టాడు. ఈ ఘటన ఎస్ఆర్ నగర్‌లో చోటుచేసుకుంది.
వివరాల ప్రకారం:
ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా గుత్తికి చెందిన పుల్లయ్య తాపీ పని చేస్తూ హైదరాబాద్ లో స్థిరపడ్డాడు. రెండు దశాబ్దాలుగా ఎస్ఆర్ నగర్‌లో నివాసం ఉంటూ భవన నిర్మాణ మేస్త్రీగా పనిచేస్తున్నాడు. స్థానికులతో సత్సంబంధాలు ఏర్పరుచుకుని చుట్టుపక్కల ప్రాంతాల్లో చిట్టీ ఫైనాన్స్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో అధిక వడ్డీ పేరుతో దాదాపు 300కు పైగా ఖాతాదారులను జమచేశాడు. వారి నుంచి దాదాపు రూ.70 కోట్లను వసూలు చేశాడు ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం,సమన్వయ లోపంతో ప్రమాదం

**ఉదయం న్యూస్ వనపర్తి**




ప్రభుత్వ నిర్లక్ష్యం,సమన్వయ లోపంతో ప్రమాదంలో కార్మికుల ప్రాణాలు. మంత్రులకు పర్యాటక కేంద్రంగా మారిన S.L.B.C టన్నెల్.S.L.B.C టన్నెల్ సందర్శనకు అనుమతి నిరాకరణ రోడ్డుపై మాజీ మంత్రులు హరీష్ రావు,నిరంజన్ రెడ్డి బైఠాయించి నిరసన. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి. ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రమాద స్థలిని పరిశీలించడానికి వెళ్లిన బి.ఆర్.ఎస్ బృందాన్ని అడ్డుకోవడంతో హరీష్ రావు,నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,డాక్టర్. లక్ష్మారెడ్డి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం, సమన్వయ లోపంతో అమాయకులైన 8మంది కార్మికుల ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయని వారి పట్ల కుటుంబ సభ్యులు,ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం మాత్రం మీన మేషాలు లెక్కిస్తూ నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.  కార్మికులు టన్నెల్ లో చిక్కుకొని 6రోజులు గడుస్తున్న సహాయక చర్యలు ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడాని నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.  సహాయక చర్యల కోసం ఎన్.డి.ఆర్.ఎఫ్,రైల్వే,సింగరేణి,నేవి బృందాలు అక్కడికి చేరుకున్న వాటిని సమన్వయం చేసే తెలివి తేటలు, సామర్థ్యం ప్రభుత్వంతో లేకపోవడంతో ఆ బృందాలు నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నాయని అన్నారు. ఉత్తమ కుమార్ మాటలు సిగ్గుచేటు. తమ నిస్సహాయతను బి.ఆర్.ఎస్ పార్టీపై ఉత్తమ్ తెలపడాని నిరంజన్ రెడ్డి ఖండించారు.

ఎస్.ఎల్.బి.సి టన్నెల్ పనులు బి.ఆర్.ఎస్ చేపట్టలేదని మంత్రి వ్యాఖ్యనిచడాని నిరంజన్ రెడ్డి ఖండిస్తూ కాంగ్రెస్ పాలనలో 3300మీటర్లు తవ్వితే మా హయాములో కరోన వచ్చిన 3600మీటర్ల టన్నెల్ సమర్థవంతంగా కె.సి.ఆర్ త్రవించారని అన్నారు. మంత్రులు రోజు ఉదయం,సాయంత్రం అక్కడికి వచ్చి కేవలం ప్రెస్ మీట్లకు హాజరై ఒక పర్యాటక కేంద్రానికి వచ్చినట్లు రావడాని నిరంజన్ రెడ్డి ఖండించారు. సహాయక బృందాలను అభినందించిన నిరంజన్ రెడ్డి. కార్మికుల ప్రాణాలు కాపాడడానికి నిరంతరం కృషి చేస్తున్న ఎన్.డి.ఆర్. ఎఫ్,రైల్వే,నేవి, సింగరేణి బృందాలను వారు చేపడుతున్న చర్యలను నిరంజన్ రెడ్డి అభినందించారు.

ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసి ప్రాణాలు కాపాడాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# పేదల కడుపు కొట్టాలని చూస్తారా ఖబర్దార్

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



భూ కబ్జాదారుల ముడుపులకు అమ్ముడుపోయి పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించాలని రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తారా ఖబర్దార్ అంటూ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి రెవిన్యూ అధికారులను హెచ్చరించారు

పేదల ఇల్లు కూల్చి పెద్దలకు కట్టబెట్టాలనే రెవిన్యూ అధికారుల ప్రయత్నాన్ని విరమించుకోవాలని పేదలు వేసుకున్న చోటనే పట్టాలు ఇవ్వాలని రెవిన్యూ అధికారులకు వ్యతిరేకంగా ఏడవ రోజు జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి దీక్షలో కూర్చున్న బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేల్ కు దండ వేసి దీక్షలను ప్రారంభించి ప్రసంగించడం జరిగింది

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

స్మశానానికి కాలనీకి సంబంధమే లేకపోయినప్పటికీ పేదలను ఇక్కడ ఉండనీయకూడదు అన్నటువంటి దుర్మార్గమైన ఆలోచనతో భూకబ్జాదారులు గ్రామస్తులను రెచ్చగొట్టి కాలనీవాసులకు గ్రామస్తులకు మధ్య గొడవలు సృష్టించారని, వీరికి మద్దతుగా రెవెన్యూ పోలీసు యంత్రాంగం దగ్గర ఉండి కాలనీలో శవాన్ని బూడుస్థాపన చేయడం ఇంతకంటే దౌర్భాగ్యమైన పరిస్థితి ఎక్కడా చూడలేదని వారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ స్మశానాలను కాపాడుతుందని, ప్రతి గ్రామంలో స్మశానాలను ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు చేస్తున్నదని ఈ విషయం గుర్తించాలన్నారు. భూ కబ్జాదారులు తప్పుడు ప్రచారం చేసినంత మాత్రన అబద్ధం నిజం కాదన్నారు.

భాకరాపేట సిపిఐ కాలనీ చుట్టూ ఆక్రమణలేనని అవి మీ కంటికి కనపరడలేదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు బద్వేల్ పట్టణంలో నియోజకవర్గంలో వందల ఎకరాలు కబ్జాలకు గురైనటువంటి స్థలాలను సర్వే నెంబర్లతో సహా రెవెన్యూ అధికారులకు భారత కమ్యూనిస్టు పార్టీ తెలియజేయడం జరిగిందని ఇప్పటివరకు గత ప్రభుత్వంలో కబ్జాకు గురైనటువంటి ప్రభుత్వ భూములను ఒక్క ఎకరమైన స్వాధీనం చేసుకున్నారా అని ప్రశ్నిస్తున్నాం ,గత ప్రభుత్వంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను రద్దుచేసి స్వాధీరపరచుకొనుటకు మీ పచ్చ ఇంకి పనిచేయడం లేదా ,లేక పచ్చ నోట్లకు అమ్ముడుపోయారా,

నిలువ నీడలేని నిరుపేదలు ప్రభుత్వ భూమి రెండు సెంట్లు ఆక్రమించి చిన్నపాటి ఇల్లు కట్టుకొని ఎలాంటి మౌలిక వసతులు లేకపోయినప్పటికీ కాపురాలు చేస్తుంటే వారికి మౌలిక వసతులు కల్పించకపోవడంతో పాటు వారి ఇళ్ళను కూల్చాలని చూస్తారా ఖబర్దార్ రెవెన్యూ అధికారుల రా ,భాకరాపేట సిపిఐ కాలనీ లో నివసిస్తున్న పేద ప్రజల జోలికి వస్తే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మలుస్తామని సిపిఐ గా హెచ్చరిక జారీ చేస్తున్నాం

ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు జిల్లా ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇవ్వడం మానుకొని, ఎకరాలకు ఎకరాలు ఆక్రమించుకుని కోట్లు సొమ్ము చేసుకుంటున్న కబ్జా రాయుళ్లను అరెస్టు చేసి వారిపై కేసులు నమోదు చేయాలని ,వారు ఆక్రమించుకొని కోట్లు సమ్మేసుకున్నటువంటి ప్రభుత్వ భూమి స్వాధీన పరచుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అలాగే పేద ప్రజలు ఎక్కడైతే నివాసం ఉంటున్నారో అక్కడ పట్టాలు మంజూరు చేసి పక్కా గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు తెలిపారు

ఈ దీక్షలకు మద్దతు తెలిపిన దళిత వేదిక జాతీయ నాయకులు రెడ్డన్న రాష్ట్ర నాయకులు నారాయణ మాట్లాడుతూ కాలనీలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని వీటిని అరికట్టడంలో పోలీస్ రెవెన్యూ యంత్రాంగం విఫలమన్నారు మీ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీ పోరాటానికి మద్దతుగా నిలుస్తామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు

సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ దళిత వేదిక నాయకులు ఓబయ్య ఓబులేసు యెహోను లక్ష్మి రాజా

దీక్షలో కూర్చున్న వారు

సిపిఐ బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు సుబ్బారెడ్డి ప్రసాదు ఏభిరామ్ కొరియన్ ప్రసాద్ రామక్క అంజనమ్మ సావిత్రి 39 మంది

# కన్నుల పండుగల శివపార్వతుల కళ్యాణం

**భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు.**

**సంధ్యావేళలో ఘనంగా శివపార్వతుల రథోత్సవం.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**





తుగ్గలి మండల పరిధిలోని గల చెన్నంపల్లి గ్రామం నందు శివపార్వతుల కళ్యాణం పంచభూతాల సాక్షిగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కన్నుల పండుగల గురువారం రోజున నిర్వహించారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని వేకువజాము నుండే శివునికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించిన అనంతరం వీరారెడ్డి, గుర్రప్ప దంపతుల ఆధ్వర్యంలో శివపార్వతులకు వేద పండితుల ఆధ్వర్యంలో కల్యాణాన్ని నిర్వహించారు.శివపార్వతుల కళ్యాణానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై,ప్రత్యేక అభిషేక పూజలను నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు.అనంతరం కందుల వ్యాపారస్తులు దస్తగిరి భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.చెన్నంపల్లి గ్రామ నీటి సంఘం అధ్యక్షులు సప్లయర్ గోపాల్ రెడ్డి శివపార్వతుల కళ్యాణానికి మరియు రథోత్సవ అలంకరణకు రెండున్నరకు క్వింటాళ్ల పూలను అందజేశారు.

సాయంకాలం 5 గంటలకు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శివపార్వతుల రథోత్సవాన్ని గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.గ్రామ ప్రజల ఐక్యమత్యంతో శివపార్వతుల కళ్యాణం మరియు రథోత్సవం కన్నుల పండుగల చెన్నంపల్లి గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు గోపాల్ రెడ్డి,మా భాష,రామయ్య,గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం ఆశలు వదులుకుంటున్న అధికారులు.?

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




శ్రీశైలం ఎడమగట్టు కాలువ సిఎంఎం టన్నెల్‌లో చిక్కుకున్న 8 మంది కార్మికులపై అధికారులు ఆశలు వదులుకున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగి ఆరు రోజులు కావడంతో వారు బ్రతికే ఉంటారా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సొరంగంలో భారీ ఎత్తున మట్టి కూలడం, నీరు, బురద చేరడంతో ప్రాణాలతో ఉండే అవకాశం తక్కువని భావిస్తున్నారు. వారంతా బురదలోనే టన్నెల్ బోరింగ్ మెషీన్ టిబిఎమ్, చుట్టూ కూరుకుపోయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఒకవేళ ప్రమాదంలో గాయపడినా నీళ్లు, ఆహారం లేకుండా జీవించడం కష్టమని చర్చించుకుంటున్నారు. కాగా, శనివారం ఉదయం 8:30 గంటలకు జరిగిన ఈ ప్రమాదం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ సైతం ఆరా తీస్తున్నారు. మూడ్రోజుల క్రితం సీఎం రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకోగా, బుధవారం నాడు రేవంత్ రెడ్డితో సమావేశంలోనూ ప్రధాని మోదీ టన్నెల్ ప్రమాదంపై ఆరా తీశారు.

గురువారం నుంచే

కాగా, కార్మికులను కాపాడేందుకు టన్నెల్ బోరింగ్ మిషన్ అడ్డంకిగా మారడంతో దాన్ని కట్ చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ఇవాళ గురువారం, నుంచి కటింగ్ పనులు ప్రారంభం కానున్నాయి. ప్రమాదం జరిగినప్పుడు మిషన్ భారీగా దెబ్బతింది. ఆ తర్వాత ఒత్తిడితో దాని వ్యర్థాలు ముందుకు తోసుకువచ్చాయి. దాన్ని దాటి వెళ్తే గాని కార్మికులను కాపాడే ప్రయత్నాలు ఫలించవు. అయితే ప్రమాదం జరిగిన మూడో రోజునే వాటిని తొలగించేందుకు కట్టర్లు, జనరేటర్లు తీసుకెళ్లారు. అయితే కట్ చేసేందుకు జయప్రకాశ్ అసోసియేట్స్ యాజమాన్యం ఒప్పుకోలేదు. భారీ ఖర్చుతో కూడుకోవడం, టీబీఎంను కట్ చేస్తే తిరిగి పనులు ప్రారంభించడం కష్టమవుతుందని భావించారు. కానీ, బుధవారం ఆ సంస్థ ఛైర్మన్ జయప్రకాశ్ గౌర్ ఢిల్లీ నుంచి ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంత్రులు, అధికారులు, కంపెనీ ప్రతినిధులు,సహాయ బృందాలతో చర్చల అనంతరం టీబీఎంను కట్ చేయాలని నిర్ణయించారు ఈ మేరకు పనులు ప్రారంభం కానున్నాయి.

# మహాశివరాత్రి సంధర్భంగా డి.సి కొండ శివాలయం నందు అన్నదాన కార్యక్రమం

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని దిగువ చింతల కొండ గ్రామ శివరులో వెలసిన శివాలయం నందు మహా శివరాత్రి జాగరణ అనంతరం శివాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాద వితరణ చేశారు.అనంతరం శ్రీశైలం నుండి తిరుగుప్రయాణంలో వస్తున్న వేలాది మంది భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిరహించారు.అన్నదాన కార్యక్రమాని డి.సి కొండ గ్రామానికి చెందిన చాకలి వెంకటరాముడు కుమారుడు శ్రీనివాసులు, డీ.సీ కొండ మరియు చుట్టు పక్కల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన సీఎం చంద్రబాబు..మంత్రి లోకేశ్

**అమరావతి, ఉదయం న్యూస్**




ఉమ్మడి కృష్ణా గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నేడు ఎన్నికలు

ఉండవల్లిలోని పోలింగ్ కేంద్రంలో ఓటేసిన చంద్రబాబు, లోకేశ్

ఈ ఎమ్మెల్సీ స్థానం కోసం బరిలోకి మొత్తం 25 మంది అభ్యర్థులు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉండవల్లిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో చంద్రబాబు, లోకేశ్ తమ ఓటు వేశారు. ఇక ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కోసం మొత్తం 25 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అయితే, వీరిలో కేఎస్ లక్ష్మణరావు పీడీఎఫ్, ఆలపాటి రాజేంద్రప్రసాద్ కూటమి మధ్య ప్రధాన పోటీ నెలకొంది.

## సీఎం రేవంత్ రెడ్డి మోడీ ని కలిసి అంతులేని అబద్ధాలు మాట్లాడారు:ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



దృష్టి పెట్టాల్సిన అనేక అంశాలు పక్కన పెట్టి కేసిఆర్ పైన ఇష్టానుసారంగా మాట్లాడారు2024-25 కాగ్ రిపోర్ట్ లో అప్పు గురించి స్పష్టంగా చెప్పారు.

6500 కోట్లు వడ్డీ కడుతున్నం అని అబద్ధాలు చెప్పారుచెప్పిన అబద్ధాలే మళ్ళీ మళ్ళీ చెప్తున్నారు.రాష్ట్రానికి 18 వేల కోట్ల ఆదాయం వస్తుంది అని చెప్తున్నారు

12వేల కోట్ల ఆదాయం వస్తుంది అని కాగ్ చెప్తుందిరాష్ట్ర ఆదాయం పడిపోవడానికి ప్రధాన కారణం హైడ్రా, హైడ్రా తో దారుణంగా రాష్ట్ర ఆదాయం 5వేల కోట్ల వరకు పడిపోతుంది

హై కోర్టు హెచ్చరిస్తున్నా కూల్చివేతలు ఆపడం లేదు,కొత్త విషయాలు ఏవీ మోడీ తో మాట్లాడలేదు.ఎస్ఎల్ బిసి, విషయంలో కేసిఆర్ పై విషం చిమ్ముతున్నారు సీఎం రేవంత్ రెడ్డి, అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి 100 కోట్లు నిధుల కాంట్రాక్టు జానారెడ్డి ముందే ఇచ్చిన గొప్ప వ్యక్తి కేసిఆర్ 3300 కోట్లు అప్పటి టీడీపీ,కాంగ్రెస్ ప్రభుత్వాలు ఖర్చు పెడితే3900 కోట్లు మా బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఖర్చు చేసింది.ఎనిమిది మంది ప్రాణాలు పోతుంటే ఎన్నికల ప్రచారం లో పాల్గొంటున్నారు రేవంత్ రెడ్డిపాత రిప్రజెన్టేషన్ ను కొత్తగా ఇచ్చారు తప్ప చేసింది లేదు తెచ్చింది లేదు,కాంగ్రెస్ 15 నెలల పాలనలో 4 ప్రాజెక్టులు కూలిపోయాయిప్రధాని మోడీ రేవంత్ రెడ్డి కలిసిన తర్వాత ఎంత నిధులు తెచ్చారు.కలిసి వచ్చిన తర్వాత బీఆర్ ఎస్ ను ఖతం చేస్తాం, లేకుండా చేస్తాం అని ప్రకటనలు చేస్తున్నారు.కల్వకుంట్ల కుటుంబం అంటే రాష్ట్రానికి కట్టుబడి ఉన్న కుటుంబం.రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యంఎనుముల కుటుంబం అంటే ఒక న్యాయం? కల్వకుంట్ల కుటుంబం అంటే ఒక న్యాయమా?మిస్టరీగా మరణాలు అని చిట్ చాట్ లో మాట్లాడి అవీ పేపర్ ప్రధాన వార్తలు వస్తున్నాయి.ఈ హెడ్ లైన్ల తో, ఇలాంటి ప్రకటనలతో రాష్ట్ర ప్రజలను ఏం చేద్దాం అనుకుంటున్నారు బీజేపీ, కాంగ్రెస్ కలిసి బీ ఆర్ ఎస్ పై దాడి చేస్తున్నారు.రాష్ట్ర ప్రయోజనాల, రాష్ట్ర హక్కులే బీ ఆర్ ఎస్ ముఖ్యంఆరుగురు అనుమానాస్పదంగా చనిపోయారు అని మా కుటుంబం పై నెపం నెడుతున్నారు.ప్రధాని నీ కల్సిన తర్వాత రేవంత్ రెడ్డి కామెంట్స్ చేస్తున్నాడుఅంటే ఇందులో పెద్ద యెత్తున కుట్ర కూడా ఉంది.

# సీఎం నోట.. షాకింగ్ మాట?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఐదు అంశాలపై ప్రధానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు అండగా నిలవాలని ప్రధానిని సీఎం కోరారు. ప్రధానితో భేటీ అనంతరం మీడియాతో చిట్ చాట్‌లో పాల్గొన్నారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలు, ఇటీవలి కాలంలో వరుసగా చోటు చేసుకుంటున్న మరణాలు అంశాలపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు.

కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ అనుమానాస్పదంగా మృతి చెందితే, కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. విచారణ కోరతారా లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ముడు అనుమానాస్పద మరణాలు చోటు చేసుకున్నాయన్నారు. కేదార్, కాళేశ్వరం కేసులు వాదిస్తున్న న్యాయవాది సంజీవ్ రెడ్డి, కేసు వేసిన లింగమూర్తి మరణాలపై కేసీఆర్ ఎందుకు విచారణ కోరడం లేదని సీఎం ప్రశ్నించారు. త్వరలోనే డ్రగ్స్ కేసు విచారణకు రాబోతోందన్నారు. ప్రభుత్వానికి ఫిర్యాదు వస్తే తాము విచారణ చేపడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేదార్ మృతదేహం ఇండియాకు రానుందన్నారు. ఒక మాజీ ఎమ్మెల్యే దుబాయ్‌లోనే ఉన్నారని, అతను ఎవరు అని ప్రశ్నించారు సీఎం.

ఇదే సమయంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్‌లో 11 సంస్థలు పని చేస్తున్నాయని సీఎం చెప్పారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా, ఎస్ఎల్‌బీసీని వందశాతతం పూర్తి చేసి తీరుతామన్నారు. కమీషన్లు రావనే ఉద్దేశంతోనే ఎస్ఎల్‌బీసీ పనులను కేసీఆర్ పక్కన పెట్టేశారని సీఎం ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తామని ఉద్ఘాటించారు. ప్రాజెక్టు పెరిగిన అంచనాలతో కలిపి 5,000 కోట్ల లోపే ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. ఇది పూర్తయితే. మూడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు అందుతాయని సీఎం వివరించారు.

బీఆర్ఎస్ హయాంలో అంతా అవినీతే,

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంతా అవినీతే జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం నిపుణుల కమిటీ నివేదికల ఆధారంగానే చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. ఇక ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై స్పందించిన సీఎం ఉప ఎన్నికలు ఎలా వస్తాయో అర్థం కావడం లేదన్నారు. 2014 నుంచి 2024 వరకు ఉన్న శాసన వ్యవస్థే ఇప్పుడూ ఉందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ రాష్ట్రంలో ఎక్కడుందని ప్రశ్నించారు. పోటీలో లేని వారు మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ సెటైర్లు వేశారు. అధ్యక్షుడు ఎవరైనా బీజేపీతోనే తమకు పోటీ అని రేవంత్ పేర్కొన్నారు. బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ పని చేస్తోందని ఆరోపించారు. ఫోన్ టాపింగ్ అంశంలో విదేశాలలో ఉన్న వారిని తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్న సీఎం. ఈ విషయంలో కేంద్ర మంత్రులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. విదేశాల్లో ఉన్న వాళ్లను ఎవరు తీసుకొస్తారో తెలియకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. మెట్రోను కేంద్ర క్యాబినెట్ ముందుకు తీసుకురాకుండా అడ్డుకున్నదే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డే అని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. తాను ప్రధానికి ఇచ్చిన ఐదు విజ్ఞప్తులను సాధించుకొని తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి, బండి సంజయ్ మీద ఉందన్నారు సీఎం. తన వంతుగా చేయాల్సింది తాను చేశానని అవన్నీ తీసుకొచ్చి క్రెడిట్ వాళ్ల సొంతం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఇది చేస్తే బహిరంగ సభ ఏర్పాటు చేసి వారికి సన్మానం కూడా చేస్తానని సీఎం ప్రకటించారు. కేంద్రానికి రాష్ట్రం నుంచి పన్నులు ఎంత కడుతున్నామో అంతే స్థాయిలో రాష్ట్రాలకు వాటా రావాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు మెట్రో తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ, నాటి కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి అని గుర్తు చేశారు సీఎం.

ఫోన్ ట్యాపింగ్ కేసు హైకోర్టు మానిటరింగ్ చేస్తోందన్నారు. సీబీఐ కేసులు అడ్డం పెట్టుకొని బీఆర్ఎస్‌ను విలీనం చేసుకోవాలని బీజేపీ ఆలోచిస్తోందని ఆరోపించారు సీఎం. ఫార్ములా ఈ, గొర్రెల పంపిణీ కేసులో కేసులో ఈడీ ఇన్వాల్వ్ అయిందని,ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారాయన. రాత్రికి రాత్రి తాము ఎవరినీ అరెస్ట్ చేయమని, అది తమ విధానం కూడా కాదన్నారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై కమిషన్ విచారణ జరుగుతోందన్నారు సీఎం. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుపై దృష్టి సారించామన్న సీఎం రేవంత్ తాము చేస్తున్న పనులకు ప్రచారం కల్పించుకోవడం లేదన్నారు. ఇక తన కేబినెట్‌లోని మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు సీఎం రేవంత్ రెడ్డి వారందరూ అనుభవజ్ఞులేనని పేర్కొన్నారు. వారి వారి శాఖలో సమర్థవంతంగా పని చేస్తున్నారని చెప్పారు. తెలంగాణలో తన పాలన అద్భుతంగా ఉందన్నారు. ఎవరి ఫోన్లలో వారు ధైర్యంగా మాట్లాడుకునే స్వేచ్ఛ తాను కల్పిస్తున్నట్లు సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

## కరీంనగర్ త్వరలో అందుబాటులోకి కొత్తపల్లి రైల్వే స్టేషన్:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కరీంనగర్ జిల్లా వాసులు ఏళ్లుగా ఎదురు చూస్తున్న కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే పనుల్లో భాగంగా ఈ మార్గంలోని రైల్వేస్టేషన్లు కొత్త సొబగులు సంతరించుకున్నాయి. కీలకమైన కొత్తపల్లి రైల్వే స్టేషన్ పనులు దాదాపు పూర్తి కావచ్చాయి.వచ్చే నెలలో ఈ స్టేషన్ దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ స్టేషన్ ప్రారంభంతో జిల్లా వాసుల కల త్వరలో నెరవేరబోతుందని సంతోషం వ్యక్తపరుస్తున్నారు.

## కోర్టుల్లో శిక్షలు పడి నేరచరితులు గా ఉన్న చట్ట సభ్యులపై జీవితకాల నిషేధం విధించాలా? వద్దా..?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

అనే అంశం పూర్తిగా పార్లమెంట్ పరిధిలోనిదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన ఎంపీలు, ఎమ్మెల్యేల పై జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ వేసిన పిటిషన్‌పై కేంద్రం ఈ మేరకు సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. ఈ పిటిషన్‌పై ఈనెల 10న విచారణ జరగ్గా. కేంద్రాన్ని, భారత ఎన్నికల సంఘాన్ని ఈసీఐ, అఫిడవిట్ సమర్పించాలని ధర్మాసనం ఆదేశించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్లు 8, 9 రాజ్యాంగ చెల్లుబాటుపై స్పందన తెలియజేయాలని సూచించింది.

# హోరా హోరీగా తెలంగాణలో ఎన్నిక.. కాంగ్రెస్.. బీజేపీకి షాక్ తప్పదా..?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




తెలంగాణలో మూడు స్థానాలకు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు గతంలో ఎన్నడూలేని విధంగా ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. రాజకీయపార్టీలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ ఎన్నికలపై ప్రభావం చూపిస్తుండటంతో గెలుపు ఎవరిదనేది ఉత్కంఠ రేపుతోంది. రెండు టీచర్స్ ఎమ్మెల్సీ, ఒక గ్రాడ్యుయేట్ స్థానానికి ఎన్నిక జరుగుతుండగా అందరి దృష్టి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల స్థానంపై నెలకొంది. రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు బీఎస్పీ మద్దతుతో బరిలో ఉన్న అభ్యర్థి మధ్యనే ప్రధానపోటీ నెలకొంది. ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ మద్దతుతో పోటీలో ఉన్న మరో అభ్యర్థి కూడా వివిధ పార్టీల అభ్యర్థులతో సమానంగా పోటీపడుతున్నారట. తెలంగాణలో అధికార కాంగ్రెస్ ఈ ఎన్నికను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అదే సమయంలో బీజేపీ సైతం గెలుపే లక్ష్యంగా పనిచేసింది. ఆ పార్టీకి చెందిన నలుగు ఎంపీలు బీజేపీ అభ్యర్థి కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ తరపున ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికను ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందో అర్థం చేసుకోవచ్చు. విద్యావంతులైన పట్టభద్రులు ఈ ఎన్నికల్లో ఓటు వేయనున్న నేపథ్యంలో గెలుపు ఎవరిదనేది తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. రాజకీయ పార్టీల తరపున అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ ఓటర్లు తమకు ఇష్టమైన అభ్యర్థికి ఓటు వేసుకునే అవకాశం ఉంటుంది. మొదటిసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ వాదాన్ని గట్టిగా వినిపిస్తుండటంతో ఓటర్లు ఎలాంటి తీర్పునిస్తారనేది ఆసక్తిగా మారింది.

ఒకచోట కాంగ్రెస్, మూడు చోట్ల బీజేపీ,

కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలకు సంబంధించి పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ రెండుచోట్ల బీజేపీ అభ్యర్థులు పోటీచేస్తుండగా, కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో మాత్రమే పోటీచేస్తోంది. ఇక నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ స్థానంలో బీజేపీ అభ్యర్థి పోటీలో ఉండగా.. కాంగ్రెస్ అభ్యర్థిని పెట్టలేదు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయసంఘాల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. రాజకీయ ప్రాధాన్యతకంటే యూనియన్ల ప్రభావం ఎక్కువగా ఉండటంతో ఈ రెండుచోట్ల ఎవరు గెలుస్తారనే విషయానికి అంతగా ప్రాధాన్యత లేకుండా పోయింది. ఉపాధ్యాయసంఘాల నేతల్లో చీలిక రావడంతో ఎవరు ఎవరికి మద్దతు ఇస్తున్నారనే విషయంలో స్పష్టత లేకుండా పోయింది. ఇక ఎక్కువమంది ఓటర్లు ఉన్న పట్టభద్రుల స్థానంలో మాత్రం చతుర్ముఖ పోటీ నెలకొంది. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి మధ్య నువ్వా-నేనా అన్నట్లు పోటీ ఉందనే ప్రచారం జరుగుతున్నప్పటికీ.. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ వైపు ఎక్కువ యువత ఆసక్తి చూపిస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది.

50 మందికి పైగా:

పోటీలో 56మందికి అభ్యర్థులు ఉన్నప్పటికీ నలుగురు అభ్యర్థుల మధ్య ప్రధానపోటీ నెలకొంది. ఈ నలుగురు అభ్యర్థుల్లో ముగ్గురు విద్యారంగానికి సంబంధించిన వ్యక్తులు కాగా, బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి ప్రత్యక్షంగా విద్యారంగంతో సంబంధం లేదు. పోటీపరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం స్టడీ మెటిరీయల్ తయారీలో నైపుణ్యం ఉన్న ప్రసన్న హరికృష్ణకు గ్రాడ్యుయేట్లలో మంచి పేరుందనే చర్చ జరుగుతోంది. దీంతో రెండు లేదా మూడో ప్రాధాన్యత ఓటుతో అయినా ప్రసన్న హరికృష్ణ గెలుస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. వాస్తవానికి కాంగ్రెస్ టికెట్ కోసం ప్రసన్న హరికృష్ణ చివరి వరకు ప్రయత్నించారు. కాంగ్రెస్ అధిష్టానం నరేందర్ రెడ్డి వైపు మొగ్గుచూపడంతో ఆయన బీఎస్పీ నుంచి పోటీలో ఉన్నారు. వాస్తవానికి ఎమ్మెల్సీగా పోటీచేయాలనే ఉద్దేశంతో ఏడాది నుంచే ప్రసన్న హరికృష్ణ నాలుగు జిల్లాల్లో గ్రాడ్యుయేట్లను కలవడం ద్వారా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. దీంతో ఇప్పటికే గ్రాడ్యుయేట్ ఓటర్లను ఆయన నేరుగా కలిసి ఓట్లను అభ్యర్థించారు. నలుగురు అభ్యర్థులతో పోలిస్తే ప్రసన్న హరికృష్ణ పేరు పట్టభద్రుల్లో గట్టిగా వినిపిస్తోందనే చర్చ జరుగుతోంది. అదే సమయంలో పార్టీ బలం అంజిరెడ్డి, నరేందర్ రెడ్డికి ప్లస్‌గా భావిస్తున్నారు. ప్రయివేట్ స్కూల్ అసోసియేషన్ మద్దతుతో పోటీలో ఉన్న శేఖర్ రావు సైతం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. దీంతో గెలుపుపై నలుగురు అభ్యర్థులు ఆశలు పెట్టుకున్నారు.

ఫలితం కోసం:

కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానం నుంచి ఎవరు గెలిచినా మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిచే అవకాశం లేదనేది సుస్పష్టం. నలుగురు అభ్యర్థుల మధ్య ప్రధానపోటీ నెలకొని ఉండటంతో మూడు లేదా నాలుగో ప్రాధాన్యత ఓటుతో మాత్రమే ఫలితం తేలే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సాధారణంగా ప్రధాన పార్టీల అభ్యర్థులైన అంజిరెడ్డి, నరేందర్ రెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన ఓటర్లు కచ్చితంగా రెండు లేదా మూడో ప్రాధాన్యత ఓటును ప్రసన్న హరికృష్ణకు వేసే అవకాశం ఉంటుంది. ప్రసన్న హరికృష్ణ గతంలో కాంగ్రెస్ సానుభూతిపరుడిగా ఉండటంతో కాంగ్రెస్‌కు తొలి ప్రాధాన్యత ఓటు వేసిన ఓటర్లు రెండో ప్రాధాన్యత ఓటును ప్రసన్న హరికృష్ణకు వేసే అవకాశం ఉంది. అదే సమయంలో అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన ఓటర్లు రెండో ప్రాధాన్యత ఓటును కాంగ్రెస్ కంటే ప్రసన్న హరికృష్ణకు వేయడానికి అవకాశాలు అధికంగా ఉన్నాయి. ప్రసన్న హరికృష్ణకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన అభ్యర్థులు రెండో ప్రాధాన్యత ఓటును కచ్చితంగా నరేందర్ రెడ్డికి వేస్తారని చెప్పలేని పరిస్థితి. ఆ ఓటర్లు రెండుగా చీలి నరేందర్ రెడ్డి, అంజిరెడ్డికి వేసే అవకాశం ఉంది. దీంతో రెండు లేదా మూడో ప్రాధాన్యత ఓటుతో గెలుస్తాననే విశ్వాసాన్ని ప్రసన్న హరికృష్ణ వ్యక్తం చేస్తున్నారు. శేఖర్ రావు సైతం మొదటి ప్రాధాన్యత ఓట్లను అధికంగా పొందే అవకాశం ఉంటుంది. శేఖర్‌రావుకు ఓటు వేసిన ఓటర్లలో ఎక్కువమంది రెండో ప్రాధాన్యత ఓటును ప్రసన్న హరికృష్ణకు వేసే అవకాశం లేకపోలేదు. దీంతో తొలి ప్రాధాన్యత ఓట్లను ఎక్కువగా బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు సాధించినప్పటికీ రెండో ప్రాధాన్యత ఓటుతో ప్రసన్న హరికృష్ణ ప్రధాన పార్టీ అభ్యర్థులకు షాక్ ఇస్తారనే ప్రచారం జరుగుతోంది మార్చి3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం వెల్లడిస్తారు.

# మహాశివరాత్రి సందర్భంగా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**




శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా శివదీక్ష శిబిరముల వద్ద బుధవారం రోజు న (26/02/2025) ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించబడినది. ఈ కార్యక్రమం శ్రీశైలం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్.యమ్ స్వరూప గారి ఆధ్వర్యంలో నిర్వహించి సుమారు 100 మందికి పైగా కాలినడకన వచ్చిన భక్తులకు ఆయు ర్వేద వైద్యం అందించడం జరిగినది.

# ఓటు హక్కు వినియోగించుకున్న కేశినేని శివనాథ్ దంపతులు



విజయవాడ : ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని),తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఉదయం విజయవాడ తూర్పు నియోజకవర్గం లోని పటమట రైతు బజార్ వద్ద గల కోనేరు బసవపున్నయ్య చౌదరి హై స్కూల్ లో కేశినేని శివనాథ్, సతీమణి కేశినేని జానకి లక్ష్మి తో కలిసి సాధారణ ఓటర్స్ లాగా క్యూ లైన్ లో నిలబడి ఓటు వేశారు. ఎన్నికల నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లును పరిశీలించిఎంపీ కేశినేని శివనాథ్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఎన్నికల అధికారులను కోరారు.

# విద్యార్థులు తినే స్వీట్ల పక్కదారి పట్టించిన ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్‌లిను సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేసిన

**బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్**

**ఉదయం న్యూస్ వనపర్తి**



పెద్దమందడి మండలం రాజాపేట వెనుకు ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్లో విద్యార్థులకు స్వీట్లు పెట్టకుండా పెట్టినట్టు హాస్టల్ లో బిల్లులు తయారు చేసిన ప్రిన్సిపాల్ తిరుపతయ్య గౌడ్ గత అకాడమీ అధే విధముగా ఇయన వచ్చినప్పటి నుండి హాస్టల్ తప్పుడు బిల్లు పెట్టి ఆడిట్ లో కూడా ఫ్రాడ్ చెయ్యడం జరిగింది. దొంగ బిల్లులు స్వీట్ పైనా, మినరల్ వాటర్ పైనా, మెడికల్ పైనా, ఎలక్ట్రిక్ బిల్లులు అన్నీ సొంతంగా తానే బిల్లులు తయారు చేసి వాటిపై చెక్కలను రాసుకుంటూ డబ్బులను దుర్వినియోగం చేస్తున్నాడుచిన్న పిల్లలతో బాత్‌రూమ్‌లను కడిగిసుతు,వారితో పర పని సిమెంట్ పని కూలి పని అనేకకాలుగా ఈబంధులకు గురి చేస్తున్నాడు. ఇంతటితో ఆగకుండా గురుకులం వారు పంపిన సీసీ ట్.వ్ ల కెమెరాలను తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తిచే పాడుచేసి అనేక రకాలుగా హాస్టల్ లో వస్తువుల కనబయటలేవు .గత అకాడమీఅధే విధముగా ఇయన వచ్చినప్పటి నుండి హాస్టల్ తప్పుడు బిల్లు పెట్టి ఆడిట్ లో కూడా ఫ్రాడ్ చెయ్యడం జరిగింది ప్రిన్సిపాల్ తిరుపతయ్య గౌడ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన శివ నాయక్

# రాష్ట్ర అభివృద్ధి కోసం తెలంగాణ రైజింగ్:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హైదరాబాద్ రైజింగ్ అన్నప్పుడు మొదట్లో కొందరు సందేహాలు వ్యక్తం చేశారు జరుగుతున్న పరిణామాలతో ఇప్పుడు అందరూ అంగీకరిస్తున్నారు. ప్రపంచమంతా ఒప్పుకుంటోంది తెలంగాణ రైజింగ్, హైదరాబాద్ రైజింగ్ ఇక ఆగదు, అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

హైదరాబాద్ మాదాపూర్‌లో హెచ్‌సీఎల్ టెక్స్ గ్లోబల్, డెలివరీ సెంటర్ ను ముఖ్యమంత్రి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ. ప్రస్తుతం హైదరాబాద్, తెలంగాణ దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా, రాష్ట్రంగా మారిందని చెప్పారు.

హైదరాబాద్ పోటీ ముంబై, ఢిల్లీ, చెన్నై, బెంగుళూరు నగరాలతో కాదని, ప్రపంచ స్థాయి నగరాలతో తమ పోటీ అని అన్నప్పుడు అదో పెద్ద కలగా అభివర్ణించారు. కానీ ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్న తీరు నంబర్ 1 గా నిలిచినప్పుడు, రాష్ట్రాన్ని డేటా సెంటర్ల హబ్‌గా, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్, స్కిల్ డెవలప్‌మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ రంగాల్లో తెలంగాణను మార్గదర్శిగా మార్చినప్పుడు ఇప్పుడు అందరూ అంగీకరిస్తున్నారు. ఇక హైదరాబాద్ రైజింగ్, తెలంగాణ రైజింగ్ ఆగదు.

బహుళజాతి కంపెనీలతో ప్రతి రోజూ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం లేదా పెద్ద పెద్ద సంస్థలు హైదరాబాద్, కు రావడం లేదా గతేడాది కుదుర్చుకున్న ఎంఓయూల మేరకు సరికొత్త సౌకర్యాలతో సిద్ధమైన కేఆర్‌సీ సెంటర్, ను ప్రారంభించడం గర్వకారణంగా ఉంది.

కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణ అంతర్జాతీయ, దేశీయ అత్యధిక పెట్టుబడులను ఆకర్షించి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఆర్టిపీషియల్ ఇంటెలిజెన్స్‌ను ముందుగా అందిపుచ్చుకున్నాం. పైగా రాష్ట్రంలో తక్కువ ద్రవ్యోల్బణాన్ని కాపాడుకున్నాం.

తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ కలిగిన రాష్ట్రంగా మార్చుతామని చెప్పినప్పుడు కొందరు సాధ్యం కాదన్నారు. కేవలం దావోస్ లో జరిపిన రెండు వ్యాపార పర్యటనల్లో 40 వేల కోట్ల రూపాయల విలువైన ఒప్పందాలు, 1.78 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం.

ప్రపంచంలోనే అత్యుత్తమ లైఫ్ సైన్సెస్ సంస్థల్లో ఒకటైన ఆమ్‌జెన్, ను హైదరాబాద్ కు ఆహ్వానించాం. ప్రపంచంలోనే అత్తుత్తమ జీవ వైవిధ్య సదస్సుల్లో ఒకటైన బయో ఏషియా 2025, ను విజయవంతంగా నిర్వహించాం. ఇప్పుడు హెచ్‌సీఎల్ క్యాంపస్‌ను ప్రారంభిస్తున్నాం. 60 దేశాల్లో డిజిటల్, ఇంజనీరింగ్, క్లౌడ్,ఏ %×% రంగాల్లో 2.2 లక్షల మంది ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ దేశ గౌరవాన్ని పెంచింది.

2007 లో హైదరాబాద్‌లో తొలిసారి ప్రారంభమైనప్పటి నుంచి అభివృద్ధి సాధిస్తూ ప్రస్తుతం 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 5 వేల మంది ఉద్యోగులతో ప్రపంచస్థాయి సరికొత్త సదుపాయాలతో హైదరాబాద్ హెచ్ఎసీఎల్, అద్భుతమైన విజయాలను సాధించబోతోంది అని వివరించారు.


ఈ కార్యక్రమంలో హెచ్ సిఎల్, సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ సి. విజయ్ కుమార్, సీవీపీ, డిజిటల్ బిజినెస్ గ్లోబల్ హెడ్ పవన్ వాడపల్లి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# అంగరంగా వైభవంగా రథోత్సవ వేడుకలు

## పెద్దఎత్తున హాజరై మొక్కులను తీర్చుకున్న భక్తులు.

## భక్తులకొరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల పరిధిలోని గల ఉప్పర్ల గ్రామ సమీపంలోని గల బోడబండ పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ పకీరప్ప గురు స్వాములు,శ్రీ యల్లప్ప గురుస్వాములు మరియు శ్రీ ఆంజనేయులు తాత వారి రథోత్సవ వేడుకలు అశేష జనవాహిని మధ్య గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉదయం శ్రీ పక్కీరప్ప స్వామి,శ్రీ యల్లప్ప స్వామి,శ్రీ ఆంజనేయులు తాత ఉత్సవమూర్తులు అప్పా నారాయణ స్వామి ఆధ్వర్యమున గంగాస్నానం నిర్వహించారు. అనంతరం పెరవలి గ్రామము గవ్వల గురునాథము, మొలగవెల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ రంగన్న తాత,శ్రీ పక్కీరప్ప తాత భక్తాదులు మరియు హైదరాబాద్ శ్రీరాములు గార్లు చేత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంధ్యావేళలో నిర్వహించిన శ్రీ పకీరప్ప గురు స్వాములు,శ్రీ యల్లప్ప గురుస్వాములు మరియు శ్రీ ఆంజనేయులు తాత వారి రథోత్సవ వేడుకలకు భక్తులు,ప్రజలు

పెద్దఎత్తున హాజరై మొక్కులను తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ధర్మకర్త అప్పా వేణు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ అర్బన్ సీఐ జయన్న పత్తికొండ,జొన్నగిరి పోలీస్ సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి భీమన్న,అప్పా చంద్రశేఖర్,అప్పా నారాయణ స్వామి, నీలా ప్రసాద్,నీలా మనోహర్, సుంకప్ప,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మహాకుంభ మహోత్సవం

## శివరాత్రి స్నానాలతో కుంభమేళాకు ముగింపు

## నభూతో..న భవిష్యత్ అన్న చందంగా సాగిన క్రతువు

**ప్రయాగరాజ్:** మహాకుంభమేళా సంబరం ముగిసింది. అనూహ్యంగా ప్రపంచమంతా భారత్ వైపు చూసేలా ఈ ఆధ్యాత్మిక క్రతువు సాగింది. కోట్లాదిమంది హాజరై పుణ్యస్నానాలు చేసిన ఇతివృత్తం గతంలో ఎప్పుడూ జరగలేదని చెప్పవచ్చు. ఓ రకంగా ఇది న భూతో..న భవిష్యత్ అన్న తీరుగా సాగింది. 144 ఏళ్లకోసారి వచ్చే మహాకుంభమేళా మహాఘట్టం బుధవారంముగిసింది. జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళా.. మహా శివరాత్రి పర్వదినంతో ముగిసింది.. చివరి రోజున భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మహాకుంభమేళాలో మహాశివరాత్రి రోజున 2.5 కోట్లకు పైగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు.. ప్రయాగ్‌రాజ్‌లోని సంగం ఒడ్డున 45 రోజుల పాటు జరిగిన మహాకుంభమేళాలో ఇప్పటివరకు 65 కోట్ల మందికిపైగా పుణ్యస్నానాలు చేసినట్టు యూపీ ప్రభుత్వం వెల్లడించింది.. చివరి రోజున గణాంకాలు చూసుకుంటే.. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.. ఏడు శైవ అఖారాలకు, మహాకుంభ్-2025 బుధవారం నాడు గొప్ప ఊరేగింపుల తర్వాత కాశీ విశ్వనాథ ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలతో మహాశివరాత్రి నాడు ముగిసింది. ఊరేగింపులో భాగంగా, 10,000 మందికి పైగా నాగ సాధువులు, పండుగ ఉత్సాహాన్ని పెంచుతూ, కాశీ రోడ్ల గుండా తమ దేవతలు, జెండాలతో, త్రిశూలాలు, కత్తులు, గదలను ప్రదర్శిస్తూ 'హర్ హర్ మహాదేవ్' నినాదాల మధ్య పాడుతూ, నృత్యం చేస్తూ ప్రదర్శన చేశారు. శివరాత్రి రోజున పుణ్యస్నానాలు ఆచరించేందుకు ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటేత్తారు. చివరిరోజున కుంభమేళాలో భక్తులపై హెలికాప్టర్‌తో పూలవర్షం కురిపించారు.. ఆధ్యాత్మిక యాత్రకు వచ్చే వారిలో మరింత భక్తిభావం పెంచేలా ఇలా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. మహా శివరాత్రి పర్వదినం కూడా కలిసిరావడంతో 'హర హర మహాదేవ్' నామస్మరణలతో త్రివేణీసంగమం ఘాట్లు మార్మోగాయి. కుంభమేళాలో చివరి అమృతస్నానం ఆచరించేందుకు భక్తులు అర్ధరాత్రి నుంచే పెద్దసంఖ్యలో ఘాట్ల వద్దకు చేరుకొన్నట్లు అధికారులు తెలిపారు. దేశం నలుమూలలతోపాటు నేపాల్ నుంచి కూడా భక్తుల బృందం ఒకటి తరలివచ్చింది. కుంభమేళా ప్రాంతంలోని అయిదు ప్రధాన శివాలయాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. బాలీవుడ్ ప్రముఖనటి ప్రీతి జింటా బుధవారం త్రివేణీసంగమంలో పుణ్యస్నానం చేశారు. కుంభమేళాకు తాను రావడం ఇది మూడోసారి అంటూ ఆమె తన 'ఎక్స్' హ్యాండిల్‌లో ఓ వీడియో పోస్టు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సీనియర్ అధికారులతో కలిసి గోరఖ్‌పుర్ కంట్రోల్ రూములో తెల్లవారుజామున 4 గంటల నుంచే ఏర్పాట్లను పర్యవేక్షించారు. జనవరి 13న మొదలై నాగ సాధువుల ఊరేగింపులు, మూడు అమృత స్నానాలతో వైభవంగా 45 రోజులపాటు కొనసాగిన మహా కుంభమేళా ప్రశాంతంగా ముగిసింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం మొత్తం 65 కోట్లమంది భక్తులు కుంభమేళాను సందర్శించి పుణ్యస్నానాలు చేశారు. జనవరి 29 నాటి రెండో అమృతస్నానం సందర్భంగా రద్దీ వల్ల జరిగిన తొక్కిసలాటలో 30 మంది భక్తులు చనిపోయిన విషాద ఘటన రాజకీయ దుమారం రేపింది. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ వాంగ్‌ఛుక్, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులు, ముఖ్యమం త్రులు, పారిశ్రామికవేత్తలు ముకేశ్ అంబానీ, గౌతం అదానీ, సినీతారలు, క్రీడాకారులు త్రివేణీసంగమంలో పుణ్యస్నానాలు చేశారు. ముగింపు వేడుకల్లో భాగంగా భారత వాయుసేన పైలట్లు అద్భుతమైన వైమానిక విన్యాసాలు ప్రదర్శించారు. కుంభమేళాలో భాగంగా మహా శివరాత్రి రోజు చివరి అమృత స్నానం ఆచరించేందుకు కోట్లాది మంది ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. మహాశివరాత్రి కావడంతో భక్తులు భారీ సంఖ్యలో హాజరవుతుండటంతో మరోసారి యూపీ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఎక్కడికక్కడ ఆంక్షలను అమలు చేస్తూ? అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టింది. కుంభమేళా ప్రాంతాన్ని ఇప్పటికే నో వెహికిల్ జోన్‌గా ప్రకటించి.. సిబ్బందిని భారీగా మోహరించారు. కాగా.. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు సీనియర్ అధికారులతో మాట్లాడుతూ.. శివరాత్రి వేడుకలు సజావుగా జరిగేలా చూశారు.

# నేడు అసెంబ్లీ ముందుకు ఎపి బడ్జెట్

**అమరావతి:** ఏపీ బ్జడెట్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. 28న శుక్రవారం ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తన తొలి బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్నారు. ఇప్పటికే వివిధ శాఖలతో ఆయన సమీక్షించారు. తొలి పూర్తిస్థాయి బడ్జెట్ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ బడ్జెట్‌కు ముఖ్య లక్ష్యం రాష్ట్ర వృద్ధి రేటు 15 శాతం సాధించడం, 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందడమే. ఇందుకోసం మూలధన వ్యయాన్ని పెంచుతూ, దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

ఇకపోతే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను ముందుకు తీసుకుని వెళ్లాల్సి ఉంది. అలాగే హామీలను అమలు చేస్తామని సిఎం చంద్రబాబు కూడా ప్రకటించారు. పట్టణ పునరుద్ధరణ ప్రాజెక్టులు, మెరుగైన రహదారి కనెక్టివిటీ, పరిశ్రమల వృద్ధి, పునరుత్పత్తి శక్తి రంగాల్లో పెట్టుబడులు బ్జడెట్‌లో ముఖ్య ప్రాధాన్యత పొందనున్నాయి. ముఖ్యంగా డిజిటల్ గవర్నెన్స్, ఐటీ హబ్‌ల అభివృద్ధి, తయారీ పరిశ్రమల వృద్ధి తదితర రంగాల్లో ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వ పథకాలతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర బడ్జెట్‌లో విద్య, ఆరోగ్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. పాఠశాలల మౌలిక సదుపాయాల మెరుగుదల, ఉచిత ఆరోగ్య సంరక్షణ పథకాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల బలోపేతం అన్నవి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. తమ పథకాల అమలుకు తగినంత నిధులు కేటాయించడమే కాకుండా, వాటి ఆర్థిక ప్రభావాన్ని సమీక్షించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల అమలుకు పెద్దపీట వేస్తోంది. సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2.0, సామాజిక భద్రతా పెన్షన్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ కీలకమైనవి. వీటిలో కొన్నింటిని ఇప్పటికే అమలు చేస్తున్నారు.

# వడ్డీ రేట్లు మార్చిన దిగ్గజ బ్యాంక్..




బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలను కుంటున్న వారికి అలర్ట్. ప్రముఖ బ్యాంక్ అయిన యాక్సిస్ బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లను సవరించింది. కొత్త వడ్డీ రేట్లు జనవరి 27వ తేదీ నుంచే అమలులోకి వచ్చినట్లు తెలిపింది. గరిష్ఠంగా 7.75 శాతం మేర వడ్డీ ఆఫర్ చేస్తోంది. మరి లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు, గరిష్ఠ రేట్ల మెచ్యూరిటీ టెన్యూర్ వంటి పూర్తి వివరాలు తెలుసుకుందాం

మీరు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకుం టున్నారా? అయితే మీకో అలర్ట్. ప్రైవేట్ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన యాక్సిస్ బ్యాంక్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించింది. సవరించిన కొత్త వడ్డీ రేట్లను జనవరి 27వ తేదీ నుంచే అమలులోకి తీసుకొచ్చినట్లు తమ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలియజేసింది. వడ్డీ రేట్ల సవరణ ద్వారా జనరల్ కస్టమర్లకు 3 శాతం నుంచి 7.25 శాతం వరకు వడ్డీ రేట్లు కల్పిస్తుండగా.. సీనియర్ సిటినజ్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ ఇస్తోంది. అంటే గరిష్ఠ వడ్డీ రేట్లు 7.75 శాతం వడ్డీ లభిస్తోంది. ఆ వివరాలు తెలుసుకుందాం.

గరిష్ఠ వడ్డీ రేట్లు ఈ స్కీమ్ ద్వారానే..

యాక్సిస్ బ్యాంక్ వడ్డీ రేట్ల సవరణ తర్వాత రూ.3 కోట్ల లోపు ఉండే రిటైల్ డిపాజిట్లపై 7 రోజుల నుంచి 10 ఏళ్ల వరకు టెన్యూర్ డిపాజిట్లపై జనరల్ కస్టమర్లకు 3 శాతం నుంచి 7.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 3.50 శాతం నుంచి 7.75 శాతం వడ్డీ ఇస్తోంది. గరిష్ఠ వడ్డీ రేటు 15 నెలల నుంచి 2 ఏళ్ల మెచ్యూరిటీ పీరియడ్ గల ఎఫ్‌డీ స్కీమ్ పైన ఇస్తోంది. ఇందులో జనరల్ కస్టమర్లకు 7.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.75 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

యాక్సిస్ బ్యాంక్ లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు..

- 7 రోజుల నుంచి 29 రోజుల వరకు సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేట్లు 3.50 శాతంగా ఉన్నాయి
- 30 రోజుల నుంచి 45 రోజుల వరకు సీనియర్లకు 4 శాతం వడ్డీ ఇస్తోంది.
- 46 రోజుల నుంచి 60 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై 4.75 శాతం వడ్డీ లభిస్తోంది.
- 61 రోజుల నుంచి 87 రోజుల వరకు 5 శాతం, 88 రోజుల నుంచి 3 నెలల 24 రోజుల వరకు 5.25 శాతం వడ్డీ ఇస్తోంది.
- 3 నెలల 25 రోజుల నుంచి 6 నెలల వరకు 5.25 శాతం వడ్డీ ఇస్తోంది.
- 6 నెలల నుంచి 9 నెలల వరకు 6.25 శాతం, 9 నెలల నుంచి ఏడాది లోపు 6.50 శాతం వడ్డీ ఇస్తోంది.
- ఏడాది నుంచి 15 నెలల వరకు 7.20 శాతం, 15 నెలల నుంచి 2 ఏళ్లలోపు వరకు 7.75 శాతం వడ్డీ ఇస్తోంది.
- 2 సంవత్సరాల నుంచి 5 ఏళ్ల వరకు 7.60 శాతం వడ్డీ ఇస్తోంది.
- 5 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల వరకు 7.75 శాతం ఇస్తోంది.

# మార్పుల నుంచి సెక్షన్ లిమిట్ పెంపు వరకు..



బడ్జెట్ 2025కు ఇంకొద్ది రోజులే ఉంది. ఈ క్రమంలో ఎవరి డిమాండ్లను వారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ముందుంచుతున్నారు. అయితే ఎప్పుడూ పన్ను చెల్లింపుదారులు.. బడ్జెట్‌లో ప్రకటనల గురించి ఆసక్తిగా చూస్తుంటారన్న సంగతి తెలిసిందే. ఈసారి కూడా మధ్యతరగతి వర్గం ఆదాయపు పన్నుకు సంబంధించి కొన్ని మార్పుల్ని కోరుకుంటున్నారు. అవేంటో చూద్దాం.

వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26కు సంబంధించి వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం.. ఫిబ్రవరి 1న పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. ఫిబ్రవరి 1న, ఉదయం 11 గంటల సమయంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్.. లోక్‌సభలో ప్రవేశపెడతారు. ఈసారి కూడా బడ్జెట్ సమావేశాల్ని రెండు విడతల్లో నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 1న బడ్జెట్‌కు ముందుగానే.. జనవరి 31న ఆర్థిక సర్వేను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. దేశ ఆర్థిక పరిస్థితుల్ని తెలియజేసేదే ఆర్థిక సర్వే. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇదే తొలి పూర్తి స్థాయి బడ్జెట్ కాబట్టి అంచనాలు ఎక్కువే ఉన్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి వర్గం.. ఆదాయపు పన్ను విధానంలో కీలక మార్పులు కోరుకుంటోంది. ఆదాయపు పన్నుకు సంబంధించి.. వారేం కోరుకుంటున్నారో ఇక్కడ చూద్దాం.

టాక్స్ శ్లాబుల్లో మార్పులు- మధ్యతరగతి వర్గానికి వ్యక్తిగత ఆదాయపు పన్నుకు సంబంధించి మరింత ఊరట కలిగించేలా నిర్మలమ్మ నిర్ణయం తీసుకోవాలని ప్రధాన డిమాండ్‌గా ఉంది. కనీస పన్ను మినహాయింపు పరిమితి ప్రస్తుతం రూ. 3 లక్షలుగా ఉండగా.. రూ. 4 లక్షలకు పెంచడం తప్పనిసరి అని.. ఇంకా టాక్స్ రిబేట్ లిమిట్ రూ. 7 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాలని టాక్స్2విన్ సీఈఓ అభిషేక్ సోనీ కోరుతున్నారు. రూ. 15 లక్షల్లోపు ఆదాయం ఉన్న వారికి టాక్స్ రేట్లు తగ్గించాలని క్లియర్‌టాక్స్ టాక్స్ ఎక్స్‌పర్ట్ షెఫాలీ ముంద్రా అంటున్నారు.

ఇల్లు కొనుగోలు చేసే వారు లేదా నిర్మించుకోవాలనుకునే వారి కోసం కూడా వారిని ప్రోత్సహించేందుకు కొత్త పన్ను విధానంలో కీలక ప్రకటనలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

హోం లోన్లకు సంబంధించి పన్ను తగ్గింపు పరిమితి పెంచి ప్రోత్సాహకాల్ని ఇవ్వడం అనేది కూడా ప్రధాన డిమాండ్‌గా ఉంది. మినహాయింపు పరిమితిని రూ. 50 వేల నుంచి రూ. లక్షకు పెంచాలని ఇంకా.. విత్‌డ్రాయల్స్ కూడా పూర్తిగా టాక్స్ ఫ్రీ చేయాలని సోనీ డిమాండ్ చేస్తున్నారు.

టాక్స్‌పేయర్లకు సమానత్వం కింద.. ఎక్కువ జీవన వ్యయం ఉన్న నగరాలైన హైదరాబాద్, పుణె, బెంగళూరుల్లో కూడా హౌస్ రెంట్ అలవెన్స్ పరిమితిని 50 శాతానికి పెంచాలని కోరుతున్నారు.

సీనియర్ సిటిజెన్లకు పన్ను మినహాయింపు పరిమితిని రూ. 50 వేల నుంచి రూ. లక్షకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల బడ్జెట్‌లో పెంచిన షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ టాక్స్‌ను తగ్గించాలని కోరుతున్నారు. సీనియర్ సిటిజెన్లకు ఊరట కలిగించేలా వారికి కనీస పన్ను మినహాయింపు పరిమితి తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. టాక్స్ సేవింగ్స్ ఇన్వెస్ట్‌మెంట్లు పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, ఎల్ఐసీ ప్రీమియం వంటి వాటిపై సెక్షన్ ని కొత్త పన్ను విధానానికి కూడా అమలు చేసి.. ఇంకా లిమిట్ పెంచాలని కోరుతున్నారు.

# ఎయిర్‌టెల్ గుడ్‌న్యూస్.. ఆ ప్లాన్ల ధరల తగ్గింపు..

## రూ. 469తో ఇప్పుడు 84 రోజుల వ్యాలిడిటీ.. అన్‌లిమిటెడ్!

ట్రాయ్ ఆదేశాల నేపథ్యంలో ఇటీవల రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ వాయిస్ ఓన్లీ ప్లాన్స్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. వీటి కింద తక్కువ ధరల్లోనే ఎక్కువ రోజుల వ్యాలిడిటీతో.. అన్‌లిమిటెడ్ వాయిస్, ఎస్ఎంఎస్ సేవల్ని తీసుకొచ్చాయి. తాజాగా ఎయిర్‌టెల్ మరో గుడ్‌న్యూస్ చెప్పింది. తాజాగా తెచ్చిన ఈ ప్లాన్ ధరల్ని మరోసారి తగ్గించింది. ఇప్పుడు కొత్త ప్యాక్స్ అందుబాటులోకి వచ్చాయి.

దిగ్గజ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ శుభవార్త చెప్పింది. ఇటీవల తీసుకొచ్చిన వాయిస్ ఓన్లీ రీఛార్జ్ ప్లాన్ ధరల్ని మరోసారి సవరించింది. కిందటి సారి కంటే తక్కువ ధరలకే కొత్త ప్యాక్స్ ప్రవేశపెట్టింది. ఇప్పుడు ఈ వాయిస్, ఎస్ఎంఎస్ ఓన్లీ ప్లాన్ ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. కొద్దిరోజుల కిందట తీసుకొచ్చిన రెండు ప్లాన్ల ప్రయోజనాలు అలాగే ఉంచుతూ.. ఏ మార్పు చేయని ఎయిర్‌టెల్.. అంతకంటే తక్కువ ధరల్లోనే కొత్త ప్లాన్లను ప్రకటించడం విశేషం. ఇప్పటికే ఇవి రీఛార్జ్ ప్లాన్లలో అందుబాటులోకి వచ్చేశాయి. ఈ క్రమంలో పాత ప్యాక్స్‌ను వెబ్‌సైట్ నంచి తీసేసి అప్డేట్ చేసింది. ఇంతకుముందు ప్లాన్ ధరలు ఎలా ఉన్నాయి.. ఇప్పుడు ఎలా ఉన్నాయనేది చూద్దాం.

ఎయిర్‌టెల్ కొత్త ప్లాన్ ధర కేవలం రూ. 469 మాత్రమే. దీని కింద రీఛార్జ్ చేసుకుంటే.. ఏకంగా 84 రోజుల వ్యాలిడిటీతో అన్‌లిమిటెడ్ లోకల్ ఎస్టీడీ అండ్ రోమింగ్స్ కాల్స్ చేసుకోవచ్చు. ఇంకా 900లు లభిస్తాయి. దీంట్లో 3 నెలల పాటు అపోలో 24/7 సర్కిల్ మెంబర్‌షిప్ సహా హలో ట్యూన్స్ ప్రయోజనాల్ని కూడా పొందొచ్చు. దీనికి ముందు ఈ ప్లాన్ ధర రూ. 499 గా ఉండేది. అంటే దీనిపై రూ. 30 తగ్గించి అదే ప్లాన్ తీసుకొచ్చింది.

ఇక మరో ప్లాన్ విషయానికి వస్తే.. రూ. 1849తో ఉంది. ఇది యాన్యువల్ ప్లాన్ అని చెప్పొచ్చు. ఏకంగా 365 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. ఇక్కడ కూడా అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 3600 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. ఇదే ప్రయోజనాలతో ఇటీవల తెచ్చిన ప్లాన్ ధర రూ. 1959 కాగా.. దాని కంటే ప్రస్తుత ప్యాక్ ధర రూ. 110 తక్కువగా ఉంది. దీనిపైనా అపోలో సర్కిల్, హలో ట్యూన్స్ బెనిఫిట్స్ పొందొచ్చు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాల నేపథ్యంలోనే ఎయిర్‌టెల్ కొత్త ప్యాక్స్ ప్రకటించింది. ఇటీవల వాయిస్, ల కోసం ప్రత్యేకంగా రీఛార్జ్ ప్యాకేజీలు తీసుకురావాల ని.. టెలికాం కంపెనీల్ని ట్రాయ్ ఆదేశించిన సంగతి తెలిసిందే. దీంతో.. ఎయిర్‌టెల్, జియో, వొడాఫోన్ ఐడియా ఇలా అన్నీ ప్రత్యేకంగా వాయిస్, కోసం డేటా లేకుండా ప్లాన్స్ తీసుకొచ్చాయి. అయితే.. వాటి ధరల్ని మరింత తగ్గించాలని ట్రాయ్ సూచించిన నేపథ్యంలోనే.. ఎయిర్‌టెల్ ఇప్పుడు తన ప్లాన్ ధరల్ని తగ్గించినట్లు గా తెలుస్తోంది. ఇదే సమయంలో రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా కూడా తమ ప్లాన్ రేట్లు సవరించొచ్చని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. అయితే.. ట్రాయ్ కొత్త నిర్ణయం ఆయా కంపెనీల ఆదాయంపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు.




ఎయిర్‌టెల్ కొత్త ప్లాన్ ధర కేవలం రూ. 469 మాత్రమే. దీని కింద రీఛార్జ్ చేసుకుంటే.. ఏకంగా 84 రోజుల వ్యాలిడిటీతో అన్‌లిమిటెడ్ లోకల్ ఎస్టీడీ అండ్ రోమింగ్స్ కాల్స్ చేసుకోవచ్చు. ఇంకా 900 లు లభిస్తాయి. దీంట్లో 3 నెలల పాటు అపోలో 24/7 సర్కిల్ మెంబర్‌షిప్ సహా హలో ట్యూన్స్ ప్రయోజనాల్ని కూడా పొందొచ్చు. దీనికి ముందు ఈ ప్లాన్ ధర రూ. 499 గా ఉండేది. అంటే దీనిపై రూ. 30 తగ్గించి అదే ప్లాన్ తీసుకొచ్చింది.

# అక్రమవలసదారులపై అమెరికా అరాచకం!



అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులను నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరిగి స్వదేశాలకు పంపించి వేస్తున్నారు. ఈక్రమంలోనే వారిపై దారుణ చర్యలకు పాల్పడుతున్నారు. తాజాగా యూఎస్‌లో ఉంటున్న పలువురు అక్రమ బ్రెజీలియన్లను కాళ్లూ, చేతులు కట్టేసి తాగేందుకు గుక్కెడు మంచి నీళ్లు కూడా ఇవ్వకుండా విమానంలో వారి దేశానికి పంపారు. కనీసం వారిని బాత్రూమ్‌లు కూడా వాడుకోనివ్వకుండా నరకం చూపించారు. అమెరికా తీరుపై బ్రెజిల్ సర్కారు ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

గతేడాది నవంబర్ నెలలో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించి వారం రోజుల క్రితమే 47వ దేశాధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు డొనాల్డ్ ట్రంప్. బాధ్యతలు చేపట్టిన తొలి రోజు నుంచే అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటున్నారు. వారిని తిరిగి స్వదేశాలకు పంపేందుకు అనేక ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా అమెరికానే అక్రమ వలసదారులను గుర్తించి.. 500 సైనిక విమానాల ద్వారా వారిని స్వదేశాలకు పంపుతోంది.

అయితే తాజాగా యూఎస్ సర్కారు.. బ్రెజిల్ నుంచి అక్రమంగా వచ్చి అమెరికాలో జీవిస్తున్న పలువురిని గుర్తించి తిరిగి వెనక్కి పంపింది. ఈక్రమంలోనే వారికి నరకం చూపించింది. జైల్లో ఉన్న ఖైదీల పట్ల చూపించే కనికరం కూడా చూపించకుండా తరలించడంపై బ్రెజిల్ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అమెరికాలో అక్రమంగా వలస పొందుతున్న 80 మంది బ్రెజీలియన్లను ఆదివారం రోజు తిరిగి స్వదేశానికి పంపించింది. అయితే బ్రెజిల్ ఉత్తర నగరమైన మనౌస్‌లో ఆ విమానం ల్యాండ్ కాగా.. 80 మంది బ్రెజీలియన్ పౌరులు చేతులకు సంకెళ్లతో ఉన్నట్లు అక్కడి అధికారులు గుర్తించారు. ఈక్రమంలోనే వారందరినీ ప్రశ్నించగా అమెరికా వారికి చూపించిన నరకం గురించి చెప్పి కన్నీటి పర్యంతం అయ్యారు. ముఖ్యంగా తాము విమానంలో ఎక్కడానికి ముందే తమ చేతులకు సంకెళ్లు వేసినట్లు తెలిపారు.

ఆపై విమానంలోకి వచ్చి కూర్చున్నాకా తమ కాళ్లు కూడా కట్టేశారని బ్రెజీలియన్లు వివరించారు. విమానంలో ఉండగా.. దాహం వేస్తుందని అడిగితే కనీసం గుక్కెడు మంచినీళ్లు కూడా అందించకుండా తమను ఇబ్బంది పెట్టారని పేర్కొన్నారు. బాత్రూం వెళ్లాలని చెప్పినా వారు పట్టించుకోకుండా తమను అలాగే ఉంచారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాగేందుకు నీళ్లు లేక బాత్రూంకు వెళ్లలేక అనేక మంది అస్వస్థతకు గురయ్యారని స్పష్టం చేశారు. ముఖ్యంగా యూఎస్ నుంచి ఇదే విమానంలో వచ్చిన ఎడ్గార్ డా సిల్వా మౌరా అనే 31 ఏళ్ల కంప్యూటర్ టెక్నీషియన్ మాట్లాడాతూ.. బహిష్కరణకు ముందే తాను 7 నెలల పాటు అమెరికా నిర్బంధంలో ఉన్నట్లు తెలిపాడు. విమానంలో పలు సాంకేతిక సమస్యల వల్ల ఏసీలు కూడా పని చేయకపోవడంతో.. అనేక మంది మూర్ఛపోయారని వివరించారు.

అలాగే 21 ఏళ్ల లూయిస్ ఆంటోనియా రోడ్రిగ్స్ శాంటోస్ మాట్లాడుతూ.. ఏసీలు నాలుగు గంటలు పని చేయలేదని దీని వల్ల పలువురు శ్వాస తీసుకోవడానికి కూడా చాలా ఇబ్బంది పడ్డారని చెప్పారు. తాము వచ్చిన విమానం ఆగ్నేయ నగరమైన హారిజోంటేలో ల్యాండ్ కావాల్సిందని కానీ సాంకేతిక సమస్యల కారణంగా మనౌస్‌లో ల్యాండ్ చేశారని స్పష్టం చేశారు. అక్రమ వలసదారుల పట్ల అమెరికా వ్యవహరించిన తీరుపై బ్రెజిల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ చర్యలను తీవ్రంగా పరిగణించింది. బ్రెజిలియన్ పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినట్లేనని స్పష్టం చేసింది. ఇకపై పంపించే వారినైనా చేతులకు సంకెళ్లు లేకుండా.. గౌరవంగా తీసుకు రావాలని వెల్లడించింది. చూడాలి మరి అమెరికా ముమ్ముందు మరేం చేయనుందో.

# ట్రంప్ హెచ్చరికలతో వెనక్కి తగ్గిన కొలంబియా..



అమెరికాలో ఉన్న అక్రమ వలస దారులను ప్రత్యేక సైనిక విమానాల్లో వారి స్వదేశానికి పంపే విషయంలో.. కొలంబియా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అమెరికా నుంచి వచ్చే విమానాలపై నిషేధం కూడా ప్రకటించింది. కానీ ట్రంప్ సుంకాలు పెంచుతామని హెచ్చరించడంతో కొలంబియా వెనక్కి తగ్గింది. అమెరికా పెట్టిన అన్ని నిబంధనలకు ఓకే చెప్పింది. దీంతో అగ్రరాజ్యం సైతం ఆ దేశంపై విధించిన సుంకాలు, ఆంక్షలను ఎత్తివేసింది. ఈ విషయాన్ని నేరుగా యూఎస్ సర్కారే వెల్లడించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి అక్రమ వలదారులపై చర్యలు తీసుకుంటూనే ఉన్నారు. వారందరినీ తిరిగి వారి దేశాలకు పంపించేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారు. ముఖ్యంగా 500 ప్రత్యేక సైనిక విమానాల ద్వారా అక్రమ వలదారులపను వారి స్వేదేశాలకు చేరుస్తున్నారు. అయితే ఈ చర్యలను కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో వ్యతిరేకించి.. యూఎస్ విమానాలపై నిషేధం విధించారు. దీంతో ట్రంప్ సుంకాలు పెంచుతామంటూ హెచ్చరికలు జారీ చేయగా కొలంబియా వెనక్కి తగ్గింది. దీంతో అమెరికా సైతం.. ఆ దేశంపై విధించిన సుంకాలు, ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు వివరించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులను 500 ప్రత్యేక సైనిక విమానాల్లో వారి స్వదేశాలకు పంపేందుకు ట్రంప్ సర్కారు చర్యలు చేపట్టింది. ఇప్పటికే పలువురిని పంపించి వేసింది. ఈ చర్యలపై ప్రపంచ వ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా తమ దేశానికి చెందిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ప్రత్యేక విమానాల ద్వారా పంపకుండా.. పౌర విమానాల ద్వారా మాత్రమే వారిని తమ దేశానికి పంపించాలం టూ కొలంబియా తెలిపింది. అప్పటి వరకు అమెరికా విమానాలపై నిషేధం విధిస్తున్నట్లు వెల్లడించింది.



గౌరవంగా పంపించేలా నిబంధనలు రూపొందిస్తేనే విమానాలను అనుమతిస్తా మంటూ ఆ దేశ అధ్యక్షుడు గుస్తావో పెట్రో తెలిపారు. ఇప్పటికే కొన్ని సైనిక విమానాలను వెనక్కి పంపినట్లు వెల్లడించారు. ఈ విషయం తెలుసుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొలంబియా సర్కారు విమానాలను వెనక్కి పంపడంపై జీర్ణించుకోలేకపోయారు. దీంతో కొలంబియా ఉత్పత్తులపై సుంకాలు 50 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా కొలంబియన్ సర్కారు అధికారుల వీసాలను కూడా వెంటనే రద్దు చేస్తామంటూ వెల్లడించారు. ఇవి కేవలం ప్రారంభ చర్యలు మాత్రమేనంటూ హెచ్చరికలు జారీ చేశారు. దీంతో కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో వెనక్కి తగ్గారు. అగ్రరాజ్యం అమెరికా పెట్టిన ఆంక్షలు, నిబంధనలకు ఓకే చెప్పారు. అమెరికా సైనిక విమానాలను తమ దేశంలోకి రానిస్తామని.. పౌరులను తమ దేశానికి ఆహ్వానిస్తామని ప్రకటించారు. దీనిపై తాజాగా యూఎస్ స్పందించింది. కొలంబియా వెనక్కి తగ్గడంతో.. ఆ దేశంపై విధించిన సుంకాలు, పలు ఆంక్షలను నిలివి వేస్తున్నట్లు ప్రకటించింది. కేవలం కొలంబియా మాత్రమే కాదు ఏ దేశం తమ పౌరులను వెనక్కి తీసుకోకపోయినా.. ఇలాంటి చర్యలే తీసుకుం టామంటూ వెల్లడించింది. ఈ విషయం అర్థం చేసుకుని అన్ని దేశాలు తమకు సహకరిం చాలని.. అక్రమ వలసదారులను స్వదేశాలకు రప్పించుకోవాలని వివరించింది.

# వయసు పైబడిన వరుణ్ని చూసి.. స్పృహ తప్పిన వధువు..

వయసు పైబడిన వ్యక్తిని ఓ యువతికి ఇచ్చి పెళ్లి చేయబోగా.. తన పక్కన కూర్చున్న వ్యక్తిని చూడగానే ఆ యువతి కేక వేసి పడిపోయిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే ఈ వీడియో నిజంగా జరిగింది కాదు. హ్యూమర్ కోసం తీసిన స్క్రిప్టెడ్ వీడియో.

వివాహం అనేది చాలా పెద్ద ప్రక్రియ. ఫోటోలు చూడటంతో మొదలుపెట్టి.. పెళ్లి చూపులు, ఎంగేజ్‌మెంట్, పెళ్లి, రిసెప్షన్.. ఇలా రోజుల తరబడి ఈ ప్రక్రియ సాగుతుంది. అయితే పాత రోజుల్లో ఈ సుదీర్ఘ ప్రక్రియ ఉండేది కాదు. పెద్దవాళ్లు పెళ్లి పిల్లను లేదా పిల్లాణ్ని చూసుకొని వచ్చి నేరుగా పెళ్లి చేసేవారు. పెళ్లయ్యేంత వరకు తన భర్త ఎలా ఉంటాడో భార్యకు తెలిసేది కాదు. ఇప్పటికీ ముస్లిం సమాజంలో అక్కడక్కడ ఇలాంటి కట్టుబాట్లు కనిపిస్తుంటాయి. ఇలాంటి కట్టుబాట్ల ఆధారంగా తీసిన ఓ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.

"బంగ్లాదేశ్‌లో పెద్దలు కుదిర్చిన పెళ్లిలో.. తాను వివాహం చేసుకున్న వ్యక్తిని చూడగానే యువతి స్పృహతప్పి పడిపోయింది." అనే క్యాప్షన్‌తో ఉన్న ఓ వీడియోను ఇన్‌స్టాగ్రామ్ పేజీలో 2025 జనవరి 25న పోస్టు చేశారు. చాలా మంది అమ్మాయిల విషయంలో ఇది నిజం అని వీడియోపై రాసుకొచ్చారు.

ఈ వీడియో నిజమేనా అని తేల్చడం కోసం సజగ్ టీమ్ వీడియో స్క్రీన్ షాట్ సాయంతో గూగుల్ రివర్స్ ఇమేజ్ సెర్చ్ ద్వారా వెతికింది. జనవరి 18న హెదయత్ ఇస్లాం వ్లాగర్ అనే యూట్యూబ్ ఛానెల్‌లో పోస్టు చేసిన వీడియో కనిపించింది. దానికి వైరల్ వీడియో, ఫన్నీ వీడియో అనే హ్యాష్ ట్యాగ్‌లు జతపరిచారు. వీడియో చివర్లో.. బాగా ఫేమస్ అయిన ఆఫ్రికా బుడ్డోడు నవ్వుతున్న పార్ట్ కనిపించింది. అయితే ఇన్‌స్టాలో కనిపించిన వీడియోలో ఈ పార్ట్ లేదు.

ఎక్స్‌లో సెర్చ్ చేయగా.. ఇంతియాజ్ మహమూద్ అనే యూజర్ పోస్టు చేసిన వీడియో కనిపించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో వాడిన క్యాప్షన్‌నే ఈ వీడియోకు సైతం వాడారు. జనవరి 25న పోస్టు చేసిన ఈ వీడియో 3.7 మిలియన్ల యూజర్లను రీచ్ కాగా.. 18 వేలకుపైగా లైకులొచ్చాయి. దీంతో మరికొందరు యూజర్లు పోస్టు చేసిన వీడియోలను సైతం సజగ్ టీమ్ గుర్తించింది.

అయితే ఈ వీడియోల కింద తప్పుడు సమాచారం అని రీడర్స్ జత చేసిన కంటెక్స్ట్ కనిపించింది. ఓ ఫేస్‌బుక్ లింక్‌ను సైతం జతపరిచారు. అది క్లిక్ చేయగా.. ఫేస్ బుక్ పేజీలో 'భార్య పరిస్థితి ఏంటో అల్లుణ్ని అడగండి' అని బెంగాలీ భాషలో రాసిన క్యాప్షన్‌తో పోస్టు చేసిన వీడియో కనిపిం చింది. 2024 జులై 26న పోస్టు చేసిన ఈ వీడియో డ్యూరేషన్ 3 నిమిషాల 4 సెకన్లు ఉంది. ఫేస్ బుక్ పేజీకి సంబంధించిన సమాచారం చూడగా.. ఇంట్రోలో 'హలో ఫ్రెండ్స్, నేను డెల్వార్.. సౌదీ అరేబియాలో నివసిస్తున్నాను. మేం ఎవరినీ కించపర్చేందుకు వీడియోలు చేయము. కేవలం మన జ్ఞాపకాలను సజీవంగా ఉంచడానికే చేస్తాం.

మేం ఎలాంటి పెళ్లి కార్యక్రమం చేయము. మీకున్న ఫిర్యాదులను మాకు తెలియజేయండి' అంటూ ఈ-మెయిల్ ఐడీ, వాట్సాప్ నంబర్ ఇచ్చారు.

ఇంట్రోలో పేర్కొనట్టుగానే ఈ ఫేస్‌బుక్ పేజీలో పెళ్లికి సంబంధించి రకరకాల స్క్రిప్టెడ్ వీడియోలను పోస్టు చేశారు. దీన్ని బట్టి వైరల్ అవుతోన్న వీడియో స్క్రిప్టెడ్ అని సజగ్ టీమ్ నిర్ధారణకు వచ్చింది.



# ఆ విషయంలో మాత్రం నెం.1



'హిట్: ది థర్డ్ కేస్' టీజర్ యూట్యూబ్‌లో విడుదలైన 24 గంటల్లోనే 16 మిలియన్లకు పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. మీడియం రేంజ్ హీరోలలో ఇదే హయ్యెస్ట్ అని నాని ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న 'కింగ్‌డమ్' మూవీ తెలుగు టీజర్ రిలీజైన 13 రోజుల్లో 15 మిలియన్ల వ్యూస్ తెచ్చుకుంటే, 'హిట్ 3' సినిమా కేవలం ఒక్క రోజులోనే ఆ రికార్డును బీట్ చేసిందని అంటున్నారు. అయితే లైక్స్ విషయంలో మాత్రం నాని చిత్రం అఖిల్ అక్కినేని 'ఏజెంట్' టీజర్ రికార్డును బ్రేక్ చేయలేకపోయింది. దీంతో అయ్యగారే నెం.1 అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

ఇప్పటికైతే 'హిట్ 3' మూవీ టీజర్ 22 మిలియన్లకు పైగా వ్యూస్, 455K లైక్స్ తో యూట్యూబ్ ట్రెండింగ్ లిస్టులో టాప్ లో ఉంది. 'హిట్' యూనివర్స్‌లో భాగంగా ఈ చిత్రం రూపొందుతోంది. ఫస్ట్ పార్ట్ లో విశ్వక్ సేన్, 'హిట్ 2'లో అడివి శేష్ హీరోలుగా నటించారు. ఇప్పుడు థర్డ్ పార్ట్ లో నాని పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా థర్డ్ కేసుని డీల్ చేయబోతున్నాడు. ఆయన పాత్ర ఎలా ఉంటుందనేది టీజర్ లో శాంపిల్ గా చూపించారు. తొలి రెండు సినిమాల్లో క్రైమ్ ఇన్వెస్టిగేషన్ కు ప్రాధాన్యత ఇస్తే, ఈ కేసులో మాత్రం హీరో క్యారెక్టరైజేషన్ ను ఎలివేట్ చేసినట్లు కనిపిస్తోంది. 'హిట్ 3' మూవీ టీజర్ లో 'యానిమల్' 'కిల్' 'మార్కో' సినిమాల రేంజ్ లో వైలెంట్ సీన్స్ కూడా పెట్టారు. ఒకరకంగా నాని నుంచి అసలు ఇలాంటి సన్నివేశాలను ఎవరూ ఊహించలేదు. అందుకే అతన్ని ఆదరించే ఫ్యామిలీ ఆడియన్స్ ఇలాంటి హింస, రక్తపాతాన్ని ఎలా తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. ఇందులో నాని సరసన శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. నాని సమర్పణలో వాల్ పోస్టర్ సినిమా, యునానిమ స్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సమ్మర్ కానుకగా మే 1, 2025న విడుదల చేస్తామని మేకర్స్.

# రజినీకాంత్‌కి కథ చెప్పిన శ్రీకాంత్ అడ్డాల..





'కొత్త బంగారులోకం' చిత్రంతో డైరెక్టర్‌గా అవతారమెత్తారు శ్రీకాంత్ అడ్డాల. ఈ సినిమా సూపర్ హిట్ అయిన తర్వాత కూడా వెంటనే ఏ చిత్రం చేయలేదు శ్రీకాంత్. నాలుగేళ్ల గ్యాప్ తీసుకొని ఏకంగా మహేష్ బాబు-వెంకటేష్ లాంటి స్టార్ హీరోలతో 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' అనే క్లాసిక్ చిత్రాన్ని తీశారు. అసలు మహేష్ బాబుతో ఇలాంటి సినిమా ట్రై చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే బాక్సాఫీస్ దగ్గర కూడా ఈ సినిమా బ్లాక్ బస్టర్ అయింది. దాదాపు దశాబ్ద కాలం దాటిపోయినా ఇప్పటికీ టీవీలో, యూట్యూబ్‌లో ఈ చిత్రం చూస్తూనే ఉన్నారు ఆడియన్స్.

మరోవైపు ఈ సినిమాని మార్చి 7న రీరిలీజ్ కూడా చేస్తున్నారు. మరోసారి ఈ క్లాసిక్‌ని థియేటర్లో చూసేందుకు ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఇలాంటి వేళ ఈ సినిమాకి సంబంధించిన ఓ విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఓ కీలకపాత్ర కోసం సూపర్ స్టార్ రజినీకాంత్‌కి కథ నెరేట్ చేశారట శ్రీకాంత్ అడ్డాల. ఇది ఓ పాత ఇంటర్వ్యూ.. ఇందులో మీ జీవితంలో ఆడియన్స్‌కి తెలియని ఓ సీక్రెట్ గురించి చెప్పండి అంటూ యాంకర్ అడిగింది. దీంతో మైండ్ బ్లోయింగ్ విషయం చెప్పారు శ్రీకాంత్ అడ్డాల. "నేను సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు కథని రజినీకాంత్ గారికి చెప్పాను. అందులో మహేష్ బాబు-వెంకటేష్ తండ్రి పాత్ర కోసం రజినీ సార్ దగ్గరికి వెళ్లాను. ఈ విషయం బయట ఎవరికీ తెలీదు. వీళ్లిద్దరికీ తండ్రిగా రజినీ గారు ఉంటే బావుంటుందని అనిపించింది. రాఘవేంద్ర కళ్యాణ మండపం అని చెన్నైలో ఉంటుంది. అందులోనూ ఇలాంటి మంచి పాత్ర చేయాలని ఉంది అన్నారు. ఇక అన్నింటికంటే షాకింగ్ ఏంటంటే నేను కథ చెప్పడానికి వెళ్లి కూర్చుంటే ఆయనే వచ్చారు. కానీ నేను ఆయనని గుర్తుపట్టలేదు. ఆయన మాములుగా ఉన్నారు. మంచినీళ్లు కావాలా అన్నారు. నేను ఎవరో అనుకొని ఫర్లేదండి అన్నాను. ఒక మనిషిని చూసి నవ్వుతూ ముందు కెళ్లిపోయే క్యారెక్టర్ కదా.. ఒక రిక్షావోడి నుంచి కోటీశ్వరుడి వరకూ అందరూ ఆ పాత్రకి కనెక్ట్ అయిపోవాలి. పైగా నేను ఎలాగో పెద్ద హీరోలతో సాదాసీదాగా సినిమా చేస్తున్నాను.. సో తండ్రి పాత్రకి రజినీ గారిని ఎందుకు పెట్టకూడదు అనిపించి దిల్ రాజు గారిని అడిగాను. శంకర్ గారి ద్వారా ఆయన ఏదో రికమెండ్ చేయించారు.. కేవలం ఆరోగ్యం సహకరించకపోవడం వల్లే నేను చేయలేకపోతు న్నాను.. ఏమనుకోకండి అని రజినీ కాంత్ అన్నారు." అంటూ శ్రీకాంత్ అడ్డాల అన్నారు.

# ప్రభాస్ పేరుతో ఊరు..

'బాహుబలి' సినిమాల తర్వాత పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పాపులారిటీ వరల్డ్ వైడ్‌గా పాకింది. మేడమ్ టుస్సాడ్స్, లండన్ మ్యూజియంలలో మైనపు ప్రతిమ ఉన్న తొలి తెలుగు స్టార్ హీరో డార్లింగే. ఇండియాలో ఆయన్ను ఆరాధించే వాళ్ళు ఉన్నట్లే, ఇతర దేశాల్లోనూ ఫ్యాన్స్ ఉన్నారు. ప్రస్తుతం ఇండియన్ సినిమాలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే హీరోలలో ప్రభాస్ ముందు వరుసలో ఉంటారు. అయితే రెబల్ స్టార్ పేరిట ఒక గ్రామం ఉందన్న విషయం మీకు తెలుసా?. అది ఎక్కడ ఉంది? ఆ ఊరు విశేషాలేంటో మీరూ ఓ లుక్కేయండి.

రెబల్ స్టార్ ప్రభాస్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాలిన పనిలేదు. ఆయనకు ఇండియాలోనే కాదు, దేశ విదేశాల్లోనూ విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. 'బాహుబలి' సినిమాతో పాన్ ఇండియా స్టార్ గా మారిన డార్లింగ్.. 'బాహుబలి 2' చిత్రంతో గ్లోబల్ వైడ్ గా పాపులారిటీ సంపాదించుకున్నాడు. దాన్ని కాపాడుకునేలా భారీ ప్రాజెక్ట్స్ సెట్ చేసుకుంటూ ముందుకు సాగుతున్నాడు. అయితే ప్రభాస్ పేరుతో ఏకంగా ఓ ఊరు ఉందనే సంగతి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

అవును.. మీరు విన్నది నిజమే. 'ప్రభాస్' పేరుతో ఓ విలేజ్ ఉంది. అది ఎక్కడో కాదు.. భారతదేశానికి పొరుగు దేశమైన నేపాల్ లోనే ఉంది. ఈ విషయం ఓ మోటో బ్లాగర్ కారణంగా తాజాగా బయటకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆ వ్యక్తి.. నేపాల్ లో పర్యటిస్తున్నాడు. బైక్ రైడింగ్ చేస్తున్న అతనికి అనుకోకుండా 'ప్రభాస్' అనే పేరుతో ఊరు కనిపించింది. దీంతో షాకై వెంటనే తన కెమెరాలో బంధించాడు. వీడియో తీసి వెంటనే సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఇంకేముంది అది కాస్తా క్షణాల్లోనే నెట్టింట వైరల్ గా మారింది.

అయితే నేపాల్ లో ఆ ఊరికి 'ప్రభాస్' అనే పేరు ఎందుకు వచ్చిందనేది తెలియదు కానీ.. పక్క దేశంలో ఒక విలేజ్ కి టాలీవుడ్ హీరో పేరు పెట్టడం నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. ఇది చూసి డార్లింగ్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. తమ అభిమాన హీరో పేరుని నేపాలీలు తమ గ్రామానికి పెట్టుకున్నారంటూ ఈ వీడియోని ఫ్యాన్స్ గ్రూపుల్లో షేర్ చేస్తున్నారు. మరికొందరు మాత్రం ఆ విలేజ్ విశేషాలు తెలుసుకోడానికి ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. అసలు ఆ ఊరికి ప్రభాస్ అనే పేరు ఎలా వచ్చిందని ఇంటర్నెట్ లో తెగ సెర్చ్ చేస్తున్నారు. 'ప్రభాస్' అనే పదానికి భారతీయ భాషల్లో అనేక అర్థాలు ఉన్నాయి. నేపాల్ లో ఆ పేరుకి ఎలాంటి మీనింగ్ ఉందో మరి.


నిజానికి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కు నేపాల్ దేశంలోనూ ఫ్యాన్స్ ఉన్నారు. 'బాహుబలి 2', 'సలార్', 'కల్కి 2898 ఏడీ' సినిమాలు అక్కడ కూడా మంచి వసూళ్లను సాధించాయి. ప్రస్తుతం ఆయన మారుతి దర్శకత్వంలో 'ది రాజాసాబ్' అనే రొమాంటిక్ హార్రర్ థ్రిల్లర్ లో నటిస్తున్నాడు. అలానే హను రాఘవపూడి డైరెక్షన్ లో ఓ హిస్టారికల్ ఫిక్షన్ మూవీ చేస్తున్నాడు. దీనికి 'ఫౌజీ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఇక సందీప్ రెడ్డి వంగాతో 'స్పిరిట్.. నాగ్ అశ్విన్ తో 'కల్కి 2' చిత్రాలు డార్లింగ్ లైనప్ లో ఉన్నాయి. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ప్రభాస్ ఓ సినిమా చేస్తారనే టాక్ నడుస్తోంది.

# భార్యతో విడాకుల పుకార్లు..



టాలెంటెడ్ యాక్టర్ ఆది పినిశెట్టి ఓవైపు సినిమాల్లో హీరోగా నటిస్తూనే, మరోవైపు విలన్ రోల్స్ తో అదరగొడుతున్నాడు. ప్రస్తుతం నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'అఖండ 2' చిత్రంలో విలన్ గా నటిస్తున్నాడు. అంతకంటే ముందుగా ఇప్పుడు 'శబ్దం' సినిమాతో హీరోగా ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయ్యాడు. ఫిబ్రవరి 28న ఈ మూవీ రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో తెలుగులో అగ్రెసివ్ గా ప్రమోషన్స్ చేస్తున్న ఆది.. లేటెస్టుగా ఓ ఇంటర్వ్యూలో తన పర్సనల్ లైఫ్ గురించి మాట్లాడారు. తన భార్య నిక్కీ గల్రానీతో విడాకులు తీసుకోబోతున్నట్లు వచ్చిన రూమర్స్ పై స్పందించాడు.

"సినిమాల్లో చాలా క్యారెక్టర్స్ చేయడం వల్ల నటీనటులు సెన్సిటివ్ గా తయారవ్వరు. ఇంకా స్ట్రాంగ్ గా అవుతారు. డైలీ మేం రెండు వందల మందితో పని చేస్తుంటాం. మనకి అందరూ మర్యాద ఇవ్వాలని లేదు. సినీ లైఫ్ స్టైల్ లో చాలా స్ట్రాంగ్ అవుతాం. నిక్కీ గల్రానీ నేను విడాకులు తీసుకోబోతున్నట్లు వార్తలు చూసినప్పుడు నాకు షాకింగ్ గా అనిపించింది. అసలు సంబంధమే లేకుండా ఇలాంటి వార్తలు రాసాడు.. ఎవడు వీడు? అనుకున్నాను. ఏదైనా ఉంటే రాయడం వరకూ ఓకే. కానీ సంబంధమే లేకుండా రాసాడు కాబట్టి, అతనెవరో తెలుసుకోవాలని అనుకున్నాను. ఆ తర్వాత అతని అకౌంట్ లో ముందుటి వీడియోలు చూసి, అలాంటి వాళ్ళని పట్టించుకోకూడదు అనిపించింది. వాళ్ళకి అంత ఇంపార్టెంట్ ఇవ్వకూడ దు అనుకున్నాను. ఒక వ్యక్తి ఎక్కడో కూర్చొని ఏమీ తెలియకుండా ఒక విషయా న్ని చెప్పాడంటే, అతన్ని అతనే సీరియస్ గా తీసుకోవడం లేదని అర్థం. వాడ్ని మనం ఎందుకు సీరియస్ గా తీసుకోవాలని వదిలేసాను" అని ఆది పినిశెట్టి చెప్పాడు.అయితే ఇలాంటివి చూసినప్పుడు వెంటనే కాస్త బాధ కలుగుతుందని, కొన్ని నిమిషాల తర్వాత దాన్ని దాటేసి వచ్చేస్తామని ఆది అన్నారు. నిక్కీ గల్రానీ గురించి చెబుతూ.. "ఫస్ట్ తను నాకు మంచి ఫ్రెండ్. ఆ తర్వాత నా ఫ్యామిలీతో మంచి బాండింగ్ ఏర్పరచుకుంది. నిజంగానే వాళ్ళు ఆమెను ఇష్టపడ్డారు.. ఆమె కూడా వాళ్ళని అంతే లైక్ చేసింది. నిక్కీ చాలా రెస్పాన్సిబుల్ పర్సన్. తన పనేంటి? ఏమేమి చేయాలి అనేది చాలా నీట్ గా ప్లాన్ చేసుకుంటుంది. అదే సమయంలో చాలా సరదాగా ఉంటుంది. ఇద్దరం కలిసి చాలా ట్రావెల్ చేసాం. జీవిత భాగస్వామిగా కంటే ఒక ఫ్రెండ్ తో ఉంటున్న ఫీలింగ్ వస్తుంది. ఇలాంటి విషయాలే మమ్మల్ని జీవితంలో మరో అడుగు వేయడానికి కారణమయ్యాయని అనుకుంటా" అని ఆది చెప్పుకొచ్చాడు.



# ఇక సినిమాలకు విరామం ఉండదు

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. అయితే, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు లాంగ్ బ్రేక్ ఇచ్చింది. ఇంతలోనే తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించడం.. తన మాజీ భర్త రెండో పెళ్లి చేసుకోవడం సామ్‌ను తీవ్రంగా బాధించాయి. వీటన్నింటి నుంచి తేరుకుని ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారింది. వరుణ్ ధావన్‌తో కలిసి 'సిటాడెల్ : హనీ బన్నీ' వెబ్‌సిరీస్‌లో మెరిసిన సమంత.. ప్రస్తుతం రాజ్ అండ్ డీకే తెరకెక్కిస్తున్న వెబ్ సిరీస్ 'రక్త్ బ్రహ్మాండ్' షూట్‌లో జాయిన్ అయింది.

ఈ నేపథ్యంలో కొంతకాలం విరామం తర్వాత మళ్లీ సినిమాల్లోకి రావడం పట్ల సమంత స్పందించారు. ఇకపై విరామం తీసుకోనని ప్రకటించారు. యాక్టింగ్ తన ఫస్ట్ లవ్ అని పేర్కొన్నారు. 'సినిమాలు నా మొదటి ప్రేమ. నేను ఇకపై నటనకు విరామం తీసుకోను. ఇప్పటికే చాలా గ్యాప్ ఇచ్చాను. తిరిగి మీ సామ్ మీ ముందుకు వరుస చిత్రాలతో వస్తుంది' అని ప్రకటించింది. ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్' పూర్తి చేసే పనిలో ఉన్నట్లు తెలిపింది. ఆ తర్వాత మరో చిత్రం కూడా రెండు నెలల్లో సెట్స్ మీదకు వెళ్తుందని పేర్కొంది. కాగా, విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు. ప్రస్తుతం తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది.

# లైట్ తీసుకోమని చెప్పా



సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ హీరోగా నటించిన సినిమా 'యానిమల్'. 2023 డిసెంబర్ లో రిలీజైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. వరల్డ్ వైడ్ గా రూ. 900 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. అయితే బ్లాక్ బస్టర్ హిట్టయిన ఈ సినిమాపై కొందరు బాలీవుడ్ సినీ ప్రముఖులు, క్రిటిక్స్ తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. వైలెన్స్ మరీ ఎక్కువైందని, మహిళలను తక్కువ చేసి చూపించారంటూ సందీప్ వంగాపై ట్రోల్స్ చేసారు. అదే సమయంలో హీరో రణబీర్ ని మాత్రం మెచ్చుకున్నారు. దీనిపై దర్శకుడు తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడాడు. బాలీవుడ్ ప్రముఖులపై కీలక వ్యాఖ్యలు చేసాడు.

"యానిమల్ సినిమాని ఫిలిం ఇండస్ట్రీ జనాలే చాలా బ్యాడ్ గా విమర్శించారు. కానీ రణబీర్ కపూర్ ను మాత్రం మెచ్చుకున్నారు. నేను రణబీర్ మీద జెలసీ ఫీల్ అవ్వడం లేదు. కానీ విషయం ఏమిటంటే రణ్‌బీర్ తెలివైన వ్యక్తే .. మరి రైటర్, డైరెక్టర్ పరిస్థితేంటి? నాకు ఈ తేడా అర్థం కాలేదు. వాళ్లంతా రణబీర్ తో కలిసి పని చేయాలనుకుంటున్నారని నాకు క్లియర్ గా అర్థమైంది. నేను ఈ ఇండస్ట్రీకి కొత్త కాబట్టి నన్ను విమర్శించడం చాలా ఈజీ. ఒక ఫిలిం మేకర్ రెండు మూడు సంవత్సరాల్లో ఒక సినిమా మాత్రమే చేయగలడు. అదే యాక్టర్ అయితే ఐదు సినిమాల్లో కనిపిస్తాడు. అక్కడ ఎక్కువ పని ఉంటుంది కాబట్టి అతన్ని ఏమీ అనరు. ఇది నిజం" అని సందీప్ వంగా అన్నారు.

"తెలుగు ఇండస్ట్రీ నుంచి వచ్చారు కాబట్టి, బాలీవుడ్‌లో అవుట్ సైడర్ గా ట్రీట్ చేస్తున్నారా?" అని ప్రశ్నించగా.. "అలా ఏమీ లేదు. అవుట్ సైడర్, ఇన్సైడర్ అనేది నేను అసలు నమ్మను. నేనెప్పుడూ అవుట్ సైడర్ లా భావించలేదు. ఎవరైనా సినిమా తీయొచ్చు. కానీ ఇక్కడ గ్యాంగ్, అసమానతలు ఉన్నాయనేది స్పష్టమైంది. ఎక్కడైనా అలానే ఉంటుంది. నువ్వు ఎల్కేజీ నుంచి ఒక స్కూల్ లో చదువుతున్నప్పుడు, నేను తొమ్మిది లేదా పదో తరగతిలో జాయిన్ అయినప్పుడు నువ్వు సీనియర్ అనే అనుకుంటావ్ కదా? ఇదీ అలాంటిదే" అని సందీప్ సమాధానమిచ్చాడు. తాను డైరెక్ట్ చేసిన 'కబీర్ సింగ్' సినిమాలో నటించాడనే కారణంతో ఒక నటుడికి ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ అవకాశం ఇవ్వలేదని తెలిపాడు.

"కబీర్ సింగ్ సినిమాలో నటించిన పాపులర్ యాక్టర్ ఒకరు.. బాంబేలో ఓ పెద్ద ప్రొడక్షన్ కంపెనీకి ఆడిషన్ ఇవ్వడానికి వెళ్ళారు. 'నువ్వు కబీర్ సింగ్ మూవీలో ఉన్నావ్ కదా.. మేము నిన్ను తీసుకోవడం లేదు' అని చెప్పి పంపించేశారు. అతను నాకు ఫోన్ చేసి చెప్తే లైట్ తీసుకోమని చెప్పా. వెనక్కి వెళ్లి సందీప్ తో రణబీర్ కపూర్ వర్క్ చేస్తున్నాడని చెప్పమని చెప్పా. ఇప్పుడు వాళ్ళు రణబీర్ కపూర్ కి చెప్తారా? త్రిప్తిని, రష్మికని తీసుకోవద్దని.. విశాల్ మిశ్రాని తీసుకోవద్దని చెప్పగలరా?. ఇలాంటివి నాకు చాలా చిరాకుగా అనిపిస్తాయి. అసలు వాటిని మాటల్లో చెప్పలేను. ఆ యాక్టర్ ఎక్కడి నుంచో వచ్చి నా సినిమాలో నటించి అంతో ఇంతో గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇంకా ముందుకు వెళ్లాలని ఆడిషన్ కి వెళ్తే, నా సినిమాలో వర్క్ చేస్తే తీసుకోనని పంపించేశారు. ఆ ప్రొడక్షన్ కంపెనీ 'అవతార్' సినిమా ఏమీ తీయడం లేదులే.. నువ్వు లైట్ తీసుకో అని చెప్పా" అని సందీప్ చెప్పుకొచ్చాడు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,